



www.voodayam.com

Estd :1999

# వృదయం







గురువారం, నవంబర్ 13 , 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :248| వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

## మేడారంలో అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

- నాణ్యతతో రాజీపడేది లేదు
- తేడా వచ్చినా ఉపేక్షించేది లేదు
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- సహచర మంత్రులతో కలిసి సమ్మక్క, సారలమ్మ ఆలయ సందర్శన






హైదరాబాద్, నవంబర్ 12 వృదయం ప్రతినిధి): ములుగు జిల్లా మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 20 లోగా వాటిని పూర్తి చేయాలని ఆయన సూచించారు. బుధవారం మేడారానికి విచ్చేసిన పొంగులేటి... మంత్రులు దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీనివాసరాజుతో కలిసి సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించారు. పనులను సమర్ధవంతంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలంటూ ఆదేశించారు.

ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ మేడారం లో కోనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలని సూచించారు. కావలసిన గ్రానైట్ ను సత్వరమే తెప్పించుకోవాలని ఆదేశించారు. మెటీరియల్ ను పెంచి 24 గంటలపాటు పనులు జరిగేలా చూడాలన్నారు. మేడారం లో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు. శాశ్వత బస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలని దిశా నిర్దేశం చేశారు. పశు సంవర్ధక శాఖ ద్వారా నాలుగు అధునాతన పశు వధశాలలను ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. అక్కడకు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా, ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలున్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు.

అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న మళ్లీ వస్తామని పొంగులేటి వివరించారు. నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి నగర పర్యటనకు
# విస్తృత ఏర్పాట్లు

- ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరక్కుండా చర్యలు తీసుకోండి
- సి.ఎస్ రామకృష్ణారావు ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 12 (వృదయం ప్రతినిధి): ఈ నెల 16వ తేదీన ఉప రాష్ట్రపతి, 21 తేదీన రాష్ట్రపతి, హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. సంబంధిత విభాగాల అధికారులు సమన్వయం చేసుకోని, ఆయా డిపార్ట్ మెంట్ల వారీగా నోడల్ ఆఫిసర్ ను నియమించి నిబంధనల ప్రకారం తగు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం బేగంపేట్ ఎయిర్ పోర్టు కు చేరుకుంటారని, అనంతరం రాజ్ భవన్ లో స్వల్ప విశ్రాంతి, గవర్నర్ హై.టీలో పాల్గొని, అనంతరం రామోజీ ఫిల్మ్ సిటీ లో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. రాత్రి 8.00 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి న్యూఢిల్లీకి బయలుదేరుతారని అధికారులు పేర్కొన్నారు. బ్లూ బుక్, వీవీఐపీ ప్రొటోకాల్ మాన్యువల్ ప్రకారం తగు భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్తు ప్రణాళికను పోలీస్ శాఖ రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా వివిఐపిలకు తగు భద్రతా ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. జి.ఎ.డి., ఫైర్ సర్వీస్, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, మున్సిపల్, ఇంధన, బి.ఎస్.ఎన్,ఎల్, హార్టి కల్చర్ విభాగాలు నిర్దేశించిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి ఈ నెల 21 తేదీన మధ్యాహ్నం బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారని, స్వల్ప విరామం కోసం రాజ్ భవన్ లో బస చేసి, అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన భారతీయ కళా మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. రాత్రి రాజ్ భవన్ లో బస చేసి 22వ తేదీ ఉదయం పుట్టపర్తి పర్యటనకు బయలుదేరుతారని అధికారులు పేర్కొన్నారు.

పై రెండు కార్యక్రమాలలో అన్ని సంబంధిత డిపార్టుమెంట్ అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా ప్రతి ఏర్పాటును స్వయంగా పర్యవేక్షించాలని, ప్రస్తుత పరిస్థితులల్లో భద్రతా పరంగా మరింత శ్రద్ధతో ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఈ సందర్భంగా ఆదేశించారు. రామోజీ ఫిల్మ్ సిటీ లో కార్యక్రమ నిర్వహణకు సంబంధిత నిర్వహకులు ఉప రాష్ట్రపతి కార్యాలయం అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రాజ్ భవన్ లో ఏర్పాట్లు, సన్నద్ధతపై తగు చర్యలు తీసుకోవాలని రాజ్ భవన్ జాయింట్ సెక్రెటరీని కోరారు. మిలటరీ, ఏయిర్ పోర్టు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రెండు కార్యక్రమాలలో ప్రోటోకాల్, భద్రత ఏర్పాట్లు సజావుగా ఉండాలని, కార్యక్రమానికి ముందు రోజున ఏ.ఎస్.ఎల్, ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించాలని అధికారులను కోరారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, అదనపు డిజిపిలు విజయ్ కుమార్, మహేష్ భగవత్,జీహెచ్ఎమ్‌సీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య, రామోజీ ఫిల్మ్ సిటీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### సివిల్స్ మెయిన్స్ విజేతలకు సీఎం అభినందనలు

హైదరాబాద్, నవంబర్ 12 (వృదయం ప్రతినిధి): రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. యూపీఎస్సీ మెయిన్స్ 2025 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. సివిల్స్? సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు గత ఏడాది రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది కూడా ఈ పథకం కింద సింగరేణి సంస్థ అధ్వర్యంలో 202 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 43 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్? ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వారికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వీరందరికీ గతేడాది మాదిరిగా ఈసారి కూడా ఇంటర్వ్యూలకు సన్నద్ధం అయ్యేందుకు మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందించనున్నారు.

# రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ నిరంతరం ఉండేలా

## ప్లాన్ ఆఫ్ యాక్షన్ కఠినతరం


- ఎన్ఫోర్స్ మెంట్ కోసం జిల్లా స్థాయిలో 33 బృందాలు , రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్ ఏర్పాటు
- రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా వాహన నిబంధలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినచర్యలు
- నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాల పెనాల్టీ తో పాటు ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా చర్యలు
- రోడ్ సేఫ్టీ మంత్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటో అనుమతులు ఇచ్చేందుకు సానుకూలత
- రవాణా శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, నవంబర్ 12 (వృదయం ప్రతినిధి): రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాల పై కఠినచర్యలు తీసుకొనేందుకు రవాణా శాఖ లో నిరంతరం ఎన్ఫోర్స్మెంట్ ఉండేలా ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను రూపొందించింది. ఎన్ఫోర్స్మెంట్ కఠినతరం చేయడానికి సచివాలయంలో రవాణా శాఖ ముఖ్య అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్ఫోర్స్మెంట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 బృందాలు ,రాష్ట్ర స్థాయిలో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ప్రతి రోజు విధిగా ఆకస్మిక తనిఖీలు చేపట్టేలా ఆ రోజు చేయాల్సిన ఎన్ఫోర్స్మెంట్ ప్రాంతాలపై ఆయా బృందాలకు ఉదయం ఆరు గంటలకు రవాణా శాఖ ఉన్నతాధికారుల నుండి సమాచారం తెలపనున్నారు. ముఖ్యంగా ఓవర్ లోడింగ్ లారీలు , బస్సులు మినరల్ ట్రాన్స్పోర్ట్ లో సాండ్ ,ఫ్లైయాష్ , స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ ,వాహనాల ఫిట్నెస్ , పొల్యూషన్ , చలానాలు పై ఈ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు తనిఖీలు చేయనున్నాయి. వాటికి అదనపు పెనాల్టీ తో పాటు వాహనాల సీజ్ చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఒక్కో బృందంలో డిటిసి ఎంవీఐ , ఏఎంవీఐ ఇతర సిబ్బంది ఉండనున్నారు. గత నెలల్లో రద్దు చెక్ పోస్ట్ లో పని చేసిన సిబ్బందిని కూడా ఎన్ఫోర్స్మెంట్ లో చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు , వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్ లపై వేధింపులకు గురి చేయరాదని ఆదేశాలు జారీ చేశారు.ఎన్ఫోర్స్మెంట్ మార్గదర్శకాల్లో ప్రధానంగా...

జెటిసి (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడానికి జిల్లాల నుండి ఎమ్.వీ.ఐ., ఏ.ఎమ్.వీ.ఐలను నెలవారీ రొటేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీ చేయడానికి ఈ స్క్వాడ్‌ను ఉపయోగిస్తారు.జెటిసి-హైదరాబాద్ మరియు డిటిసిలు ప్రభుత్వ సెలవు దినాలతో సహా అన్ని సమయాల్లో కనీసం ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం రోడ్డుపై ఉండే విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించేలా చూసుకోవాలి. హైదరాబాద్‌లోని జెటిసి ,రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ , సంగారెడ్డి డీ.టీ.సీలు ప్రతి వారం కనీసం రెండుసార్లు అంతర్-రాష్ట్ర కాంట్రాక్ట్ క్యారేజ్ (సీసీ) బస్సులపై తనిఖీలు నిర్వహించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలి. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ముఖ్యంగా భారీ వస్తువుల వాహనాలు, బస్సులు ఎల్లప్పుడూ సీజ్ చేయబడతాయి. ఓవర్ స్పీడ్ వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి..ఓవర్‌లోడ్ గూడ్స్ వాహనాలను ఎల్లప్పుడూ సీజ్ చేయాలి. ముఖ్యంగా సిసి బస్సులు, బహుళ ఈ-చలాన్లు/విసిఆర్‌లు ఉన్న భారీ వస్తువుల వాహనాలను స్వాధీనం చేసుకుంటారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా తిరిగే వాహనాలు, ముఖ్యంగా భారీ, మధ్య తరహా వస్తువుల వాహనాలు ప్రయాణీకుల వాహనాలు మరియు విద్యా సంస్థ బస్సులు సీజ్ చేయబడతాయి. వస్తువుల వాహనాలలో ఓవర్‌లోడింగ్ వాహనాలను స్వాధీనం చేసుకోవాలి .అదనపు లోడ్‌ను ఆఫ్‌లోడ్ చేయకుండా అనుమతించకూడదు. సంబంధిత అధికారులు ప్రారంభ పాయింట్ల వద్దనే ఓవర్‌లోడింగ్ ముప్పును అరికట్టడానికి అమలు ప్రణాళిక వేయాలి. మైనింగ్ విభాగానికి ఓవర్‌లోడ్ వాహనాల వివరాలను కూడా తెలియజేస్తుంది. టిప్పర్ లు ,ఓపెన్ ట్రాలీ వాహనాలు వస్తువులు వాహనాలు దుమ్ము దులిపకుండా టార్పాలిన్‌తో సరిగ్గా కప్పబడనీ వాహనాలపై చర్యలు సీసీ బస్సులలో సీట్ల మార్పు, అత్యవసర నిష్క్రమణను నిరోధించడం వంటి అనధికార మార్పులు చేస్తే చర్యలు తీసుకోవాలి.

ఫిట్‌నెస్ గడువు ముగిసిన ఈ.ఐ.బీల జాబితాను సేకరించి, రోడ్లపై తిరుగుతున్నట్లు కనిపిస్తే వాటిని స్వాధీనం చేసుకోవాలని సూచించారు.



### శాఖల ప్రధాన కార్యాలయాల్లో మంత్రి తుమ్మల ఆకస్మిక తనిఖీ

**సమయపాలన పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు**

హైదరాబాద్, నవంబర్ 12 వృదయం ప్రతినిధి): రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం తన పరిధిలోని శాఖల ప్రధాన కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాకా, సీడ్ సర్టిఫికేషన్ కార్పొరేషన్, సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ ప్రధాన కార్యాలయాలను సందర్శించారు. తనిఖీల సందర్భంగా సమయానికి హాజరుకాని కొంతమంది అధికారులపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

పొరుగుసేవల సిబ్బంది సమయపాలన పాటిస్తుండగా, రెగ్యులర్ ఉద్యోగులలో ముఖ్యంగా జనరల్ మేనేజర్, మేనేజర్ స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలనను కఠినంగా అమలు చేయాలని, విధులపట్ల అలసత్వాన్ని ప్రదర్శించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. సమయానికి విధులకు హాజరుకాని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల కమిషనర్లు, ఎమ్‌డీలకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతస్థాయి అధికారులు నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రజాసేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం

### –బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన 10వ తరగతి విద్యార్థులు



కరీంనగర్ 12(వుదయం ప్రతినిధి): 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ లక్ష్మీపూర్ గ్రామంలో 61వ పోలింగ్ బూత్ అధ్యక్షులు ఉప్పు సాయి నితీష్ పటేల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మాజీ మానకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటికే మోడీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణీ చేయడమే కాకుండా వారికి పరీక్ష ఫీజు చెల్లించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించి విద్యార్థుల మనసు గెలుచుకున్నారని కొనియాడారు పేద విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని పరీక్ష ఫీజు చెల్లించడం గొప్ప విషయం అని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి హరీష్, కట్కూరి రాజిరెడ్డి, రాపాక అశోక్, గుండేటి సంపత్, బొంకురి అజయ్, రమేష్, రాజయ్య, 10వ తరగతి విద్యార్థులు చుక్క రిత్విక్, కాల్వ రామ్ చరణ్, కాల్వ సాయి చరణ్, కొట్టే అజయ్, అక్షయ్ పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### –పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,
### –శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో చేప పిల్లలను వదిలిన మంత్రి,



నాగర్ కర్నూల్ నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం జిల్లాలోని కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూ కుమారి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ నిఖిల, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమశిల వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణ నదిలో లక్ష చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని 100 శాతం సబ్సిడీతో అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన చేప పిల్లల పంపిణీ ప్రారంభమైందని మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తెలిపారు. మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడం, ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా చేప పిల్లల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. వంద శాతం సబ్సిడీతో మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 2.50 కోట్ల చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు. మత్స్యకారులు అలవి వలలను ఉపయోగించరాదని మంత్రి హెచ్చరించారు. అలవి వలలతో చిన్న చేప పిల్లలు పడిపోవడం వలన మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలుగుతోందని, అటువంటి చర్యలకు కఠిన శిక్షలు విధిస్తామని ఆయన స్పష్టం చేశారు. చేప పిల్లల సైజు బాగుందేలా, నాణ్యమైన చేప పిల్లలనే మత్స్యశాఖ అధికారులు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం యూనియన్ పెట్టుకునే హక్కు కార్మికులకు ఉంది

- పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ అతిమేల మాణిక్
- చట్టానికి విరుద్ధంగా కార్మికులకు ఎట్లా తొలగిస్తారు...?
- బిస్లరి పరిశ్రమలో తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలి
- చట్టాన్ని ఉల్లంఘిస్తు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- సిఐటియు ఆధ్వర్యంలో పరిశ్రమ ముందు ఆందోళన



సంగారెడ్డి జిల్లా,పటాన్ చెరు,నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం యూనియన్ పెట్టుకునే హక్కు కార్మికులకు ఉందని, యూనియన్ పెట్టుకుంటే కార్మికులను ఎట్లా తొలగిస్తారని పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ అతిమేల మాణిక్ మండిపడ్డారు. బుధవారం బిస్లరీ పరిశ్రమల్లో తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలని ఐడిఏ పాశమైలారంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఇటీవల కార్మికులు ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 ప్రకారం యూనియన్ ను ఏర్పాటు చేసుకున్నారని, యూనియన్ పెట్టుకున్నందుకు యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరిస్తు యూనియన్ లో ఉండొద్దని, యూనియన్ ను రద్దు చేసుకోవాలని 50 రూపాయల బాండ్ పేపర్ పై సంతకాలు చేయాలని కార్మికుల మీద తీవ్ర ఒత్తిడి చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. యాజమాన్యం కు కార్మిక శాఖ అధికారులకు పోలీసు అధికారులకు చట్టబద్ధంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్నమని తెలియజేసినప్పటికీ కక్షపూరితంగా వేధింపులకు పాల్పడడం, తొలగించడం దుర్మార్గమన్నారు. చట్టానికి విరుద్ధంగా తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టాలను ఉల్లంఘిస్తు కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ నాయకులు రాజు, వెంకటేష్, శ్రీనివాస్, దుర్గయ్య, బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కోశాధికారి నవీన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నేపథ్యంలో ఇప్పటికే రాజన్న గుడిలో దర్శనాలు నిలిపివేత

వేములవాడ ,నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): : దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజన్న అలయంలో దర్శనాల విషయంలో అధికారులు అనుసరిస్తున్న వైఖరి భక్తులకు ఇబ్బందికరంగా మారుతున్నది. ఆలయ అభివృద్ధి నేపథ్యంలో ఇప్పటికే రాజన్న గుడిలో దర్శనాలు నిలిపివేసిన అధికారులు.. తాజాగా ఆలయంలోకి ప్రవేశించకుండా ప్రధాన ద్వారం వద్ద ఇనుప రేకులు అమర్చారు. కేవలం స్వామి వారి చతుష్కాల పూజలకు అర్చకులను మాత్రమే అనుమతిస్తున్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి నేపథ్యంలో భీమేశ్వరాలయంలోనే దర్శనాలతో పాటు కోడె మొక్కులు, ఇతర ఆర్జిత సేవలను నిర్వహిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు నెల రోజుల నుంచి ఆలయ పరిసరాలలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దక్షిణ, ఉత్తర భాగాలలో ప్రాకారం, పడమర వైపు ఉన్న నైవేద్య శాల, ఆలయ ఈవో కార్యాలయం ఇప్పటికే తొలగించారు. ఆలయం చుట్టూ పలు ప్రాంతాల్లో భక్తులు లోనికి రాకుండా ఇప్పటికే ఇనుప రేకులు అమర్చారు. తాజాగా, బుధవారం తెల్లవారుజామున ఆలయ ప్రధాన ద్వారాన్ని కూడా ఇనుప రేకులతో మూసివేశారు. దేవాదాయ కమిషనర్, ఆలయ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇలా ఆలయాన్ని మూసివేయడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్తీక మాసం కావడంతో వేములవాడకు భక్తులు భారీగా తరలివచ్చినప్పటికీ పునర్నిర్మాణం పేరిట ఆలయ ప్రధాన ద్వారం మూసివేయడంతో భక్తులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. రాజన్న ఆలయం ముందు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లకే మొక్కి వెళ్లిపోతున్నారు. దీంతో రాజన్న ఆలయం భక్తులు లేక వెలవెలబోతున్నది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నర్ సింహరాజు కోదండరాం జన్మదిన వేడుకలు



ధర్మపురి నవంబర్ 12(వుదయం విలేకరి): ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ క్లబ్ 320 జి గవర్నర్ సింహరాజు కోదండ రాం జన్మదినం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 47 మందిని గుర్తించి వారిని కరీంనగర్ లోని రేకుర్తి హాస్పిటల్ పంపించగా వారు బుధవారం రోజున శస్త్ర చికిత్సలు విజయవంతంగా ముగించుకొని తిరిగి రావడం జరిగిందని వారికి గవర్నర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పండ్లు, బ్రెడ్,స్వీట్స్ పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ పిన్న శ్రీనివాస్ మాట్లాడుతూ గవర్నర్ కోదండరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దయతో గవర్నర్ కోదండరాం నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో సేవ చేసే యోగం కలగజే యాలని దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామి డాల రవీందర్, సెక్రటరీ సర్జరావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్,డా. రామకృష్ణ,ఉపాధ్యక్షులు ఓజ్జల. మోహన్,కట్ట శ్రీహరి,ఎల్సిఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమా ర్,ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్,వినోద్ రావు,మురికి శ్రీనివాస్, అప్పాల లింగన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో జరుగనున్న టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయండి

### –టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్




మధిర,నవంబర్12(వుదయం ప్రతినిధి): నవంబర్ 30వ తేదీన కల్లూరు నందు జరుగునున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్,జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలిలు పిలుపునిచ్చారు. ప్రాంతీయ కార్యాలయం మధిర నందు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లూరులో జరుగుతున్న ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశాల్లో అతిధుల సందేశాలు,సంవత్సర కాలం పాటు సంఘ కార్యక్రమాల నివేదిక,తీర్మానాలు, విద్యారంగ సమీక్ష ఎజెండాగా ఉటుందని,కావునా ఈ సమావేశాలకు జిల్లా కార్యవర్గ సభ్యులంతా తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు,మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య, ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



పెద్దవంగర, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి మల్లికార్జున చారి ఆధ్వర్యంలో బుధవారం పలుహో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని ఆగం చేసుకోవద్దని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్సై ని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై ఎండీ హిదాయత్ అలీ, ముత్తినేని శ్రీనివాస్, అనపురం రవి, సదానందం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొంగునూరి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, నవంబర్ 12,(వుదయం ప్రతినిధి):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేడుకలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాఎం అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి (గోపాల్) పద్మ రావు, అమరా ముత్యం రెడ్డి, 128 డివిజన్ అధ్యక్షులు పండరి రావు, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, రమేష్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాజనీతి శాస్త్రం జాతీయ సదస్సు

### –బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎం.పి డా.కడియం కావ్య



బ్రోచర్ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

హనుమకొండ, నవంబర్ 12 (వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 11 మరియు 12వ తేదీలలో "ఇండియా 2047 రియలైజింగ్ ది విజన్ ఆఫ్ ఎ డెవలప్డ్, ఈక్విటబుల్ అండ్ సస్టైనబుల్ రిపబ్లిక్ "అనే అంశంపై నిర్వహించబడే రెండు రోజుల రాజనీతి శాస్త్రం జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ను, వరంగల్ లోక్‌సభ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అన్ని విభాగాలలో మేధాసంపత్తిని విద్యార్థులకు అందిస్తుందని, కళాశాలలో నిర్వహిస్తున్న అనేక జాతీయ సదస్సులు విద్యార్థులకు ,పరిశోధకులకు,అధ్యాపకులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని అన్నారు. జాతీయ సదస్సులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ను,నిర్వాహకులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఇటీవల అర్థశాస్త్ర విభాగాధిపతి డా.పద్మ ఆధ్వర్యంలో నిర్వహించబడిన అర్థశాస్త్ర జాతీయ సదస్సు యొక్క జర్నల్ కూడా ఆవిష్కరించినారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అనేక రకాల విభాగాలలో ఇదివరకు జాతీయ సదస్సులు ఎన్నో నిర్వహించామనీ, విద్యార్థులు అన్ని రంగాలలో జ్ఞానాన్ని,పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కళాశాలలోని సదస్సులు ఉపయోగపడుతాయని అన్నారు.సదస్సు కన్వీనర్ డా. యం. శామ్యూల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఐ సి ఎస్ ఎస్ ఆర్ మరియు టి జి సి హెచ్ ఇ, సౌజన్యంతో నిర్వహించనున్న ఈ సదస్సు భారత దేశం స్వాతంత్ర్యం పొంది 100 సంవత్సరాలు పూర్తి చేసుకునే సందర్భంలో, భావి తరాలకు అభివృద్ధి ఫలాలు, సమాన అవకాశాలు, రాజ్యాంగ హక్కులకు సంబంధించిన అవగాహనా కలిగిస్తుందని అన్నారు. ఆచార్యులు,విద్యావేత్తలు,అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. బి.చంద్రమౌళి, వైస్–ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, సదస్సు కన్వీనర్ రాజనీతి శాస్త్రం విభాగాధిపతి డా. యం. శామ్యూల్ ప్రవీణ్ కుమార్, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. డి. సురేష్ బాబు, అధ్యాపకులు డా. కె. శ్రీనివాస్, డా. డి. రామకృష్ణ, డా. పి. పద్మ, డా. రేణుక మరియు కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయండి



భూపాలపల్లి ,నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): 42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 15న జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ క్యాతం మహేందర్ మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు మరియు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, కేంద్రంలో రిజర్వేషన్లు 1993 నుంచి అమలు కాగా, రాష్ట్రంలో 1972 నుంచి అమలు కావడంతో లక్షలాది బీసీ యువత ఉద్యోగాలు ,విద్యా అవకాశాలు కోల్పోయారు, ఆర్థికంగా వ్యాపార రంగంలో కూడా బీసీల ఉనికి లేనట్లుగానే ఉంది. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం" మా వాటా మాకు కావాలి – మా అధికారం మాకు కావాలి" అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా ,ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసికలిపాక రవి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కో – ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ అడ్డగట్ల శ్రీధర్ వంగపండ్ల రాజయ్య యాదవ్ కనుకం మల్లన్న ముత్యాల రవికుమార్ నాయి భిక్షపతి గౌడ్,మిరియాల మల్లన్న వడ్డెర సంఘం మండల అధ్యక్షులుమంతెన రాకేష్ తిరుపతి రేణుకుంట్ల మహేష్ ,శిలపాక హరీష్ మంత్రి రాజబాబు కడపాక రవి తదితరులు పాల్గొన్నారు.


# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలి

### –ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): అధికారులు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా జరపాలని, రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం లో నీ మొగుళ్ళపల్లి మండలం రంగాపురం, ఇస్సిపేట, మొగుళ్ళపల్లి, మొట్లపల్లి గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ నేతలతో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 20 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.5,08,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు ,నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మదినగూడ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిహెచ్ఇఎల్ చౌరస్తా నుండి రుద్రారం గణేష్ గడ్డ వరకు చేపడుతున్న పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని తెలిపారు. దీని మూలంగా నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అశోక్ నగర్, బీరంగూడ, రామచంద్రపురం, పటాన్చెరు పట్టణాల పరిధిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాల అంశంలో సంయుక్త పరిశీలన చేసిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని.. ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, నిర్మాణ సంస్థ ప్రతినిధులు శాస్త్రి, రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బీబీసీకి ట్రంప్ షాక్.. అంతర్జాతీయ మీడియా దిగ్గజం బీబీసీ..



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసినందుకు గానూ తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటోంది.ఇప్పటికీ బీబీసీ అధికారులు తమ తప్పు తెలుసుకుని క్షమాపణలు కోరారు. అంతటితో ఆగకుండా కొందరు అధికారులు తమ పదవులకు రాజీనామా చేశారు. అయినా ట్రంప్ కోపం ఏమాత్రం చల్లారలేదు. తమకు పరిహారంగా ఏకంగా బిలియన్ డాలర్లు (సుమారు రూ. 8,300 కోట్లు) చెల్లించాలని కోరుతూ.. బీబీసీకి లేఖ రాశారు. 2021 జనవరి 6వ తేదీన వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై దాడి జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆ సమయంలో ట్రంప్ చేసిన ఓ ప్రసంగం ఇప్పుడు వివాదానికి దారి తీసింది. ముఖ్యంగా ట్రంప్ సుమారు గంటపాటు చేసిన ప్రసంగంలో కొంత భాగాన్ని బీబీసీ తన పనోరమ డాక్యుమెంటరీలో ప్రసారం చేసింది. అందులో ట్రంప్ ఆందోళనకారులను శాంతియుతంగా పోరాడాలని చెప్పినప్పటికీ.. "క్యాపిటల్ హిల్‌కు వెళ్తున్నాం. మీతోపాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం" అని చెప్పినట్లుగా బీబీసీ చూపించింది. దీంతో ట్రంప్ బీబీసీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎడిటింగ్ తప్పిదంపై తీవ్ర విమర్శలు, ట్రంప్ నుంచి రాజకీయ ఒత్తిడి పెరగడంతో.. ప్రభుత్వ నిధులతో నడిచే బీబీసీ సంస్థకు చెందిన డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా వంటి ఉన్నతాధికారులు ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ తప్పిదానికి బీబీసీ బహిరంగంగా క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ చర్యలు సరిపోవని పేర్కొన్న ట్రంప్ న్యాయ బృందం.. తప్పుడు ప్రచారాలు చేసి ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు గానూ బిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. దీనికి సమాధానం ఇవ్వడానికి శుక్రవారం వరకు గడువు కూడా విధించినట్లుగా తెలుస్తోంది.

## ఇస్లామాబాద్ దాడికి కారణం భారత్..

పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జిల్లా కోర్టు ముందు ఆత్మాహుతి దాడి జరిగి 12మంది మరణించిన ఘటన ఆ దేశంలో తీవ్ర భద్రతా ఆందోళనలను రేకెత్తించింది. ఈ దుర్ఘటన జరిగిన కొద్ది గంటల్లోనే.. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సంచలన ఆరోపణలకు తెర తీశారు. ఈ దాడి వెనుక భారత్ హస్తం ఉందని సాక్ష్యాధారాలు లేకుండానే తీవ్ర ఆరోపణలు గుప్పించారు. పాకిస్తాన్ ప్రభుత్వ వార్తా సంస్థ అయిన ఏపీపీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇస్లామాబాద్ కోర్టు వద్ద జరిగిన కారు పేలుడు దాడికి, ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు సమీపంలోని వానా నగరంలో ఉన్న కేడెట్ కాలేజీపై జరిగిన దాడికి భారత్ ప్రేరేపిత ఉగ్రవాద ప్రాక్సీలే కారణమని ఆయన తీవ్ర ఆరోపలు చేశారు. పాకిస్తాన్‌ను అస్థిరపరచాలనే లక్ష్యంతో భారత్ చేపడుతున్న ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి ఈ దాడులు కొనసాగింపు అనిపేర్కొన్నారు.అఫ్ఘనిస్థాన్‌భూభాగం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న తాలిబన్ నెట్‌వర్క్ అమాయక పిల్లలపై కూడా దాడి చేసిందని ఆరోపించారు. భారత ఆశ్రయం కింద అఫ్ఘానిస్థాన్ గడ్డపై నుంచి జరుగుతున్న ఈ దాడులను ఎంత ఖండించినా తక్కువేనని షరీఫ్ నిరాధార ఆరోపణలు చేశారు.

# ఇస్లామాబాద్‌లో భారీ కారు పేలుడు



భారత రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు జరిగిన ఒక్క రోజు వ్యవధిలోనే పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లోనూ అలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఇస్లామాబాద్‌లోని జిల్లా కోర్టు ప్రాంగణంలో కారులో పేలుడు సంభవించడంతో ఇప్పటివరకు 12 మంది దుర్మరణం పాలయ్యారు. మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ పేలుడు ఘటనతో ఇస్లామాబాద్ ఒక్కసారిగా వణికిపోయింది. ఈ భారీ పేలుడు ఘటనలో చాలా మంది తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు వెల్లడించారు. దీంతో వారిని హుటాహుటిన దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే రాజధానిలో ఉన్న డిస్ట్రిక్ట్ కోర్టు కావడంతో.. అక్కడ చాలా మంది గుమిగూడి ఉన్నట్లు స్థానికులు వెల్లడించారు. ఇక సరిగ్గా ఆ పేలుడు సంభవించిన ప్రాంతం సాధారణంగా విచారణలకు వచ్చిన సందర్శకులు, లాయర్లు, కోర్టు సిబ్బంది, పోలీసులతో రద్దీగా ఉంది. పేలుడు ధాటికి కోర్టు ముందు పార్క్ చేసిన అనేక వాహనాలు పూర్తిగా ధ్వంసమైనట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. పేలుడు సమయంలో భయంకరమైన శబ్దం వినిపించిందని.. ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ తర్వాత లాయర్లు, ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు భయంతో పరుగులు తీసినట్లు ప్రత్యక్ష సాక్షి అయిన ఒక లాయర్ పేర్కొన్నారు. ఈ ఘటనతో అక్కడ మొత్తం ఒక్కసారిగా గందరగోళం నెలకొందని.. గేటు వద్ద రెండు మృతదేహాలు పడి ఉండగా తాను చూసినట్లు వెల్లడించారు. ఈ పేలుడు ధాటికి చెలరేగిన మంటల్లో అనేక కార్లు అంటుకున్నాయని వివరించారు. అయితే ఈ పేలుడు ఎలా జరిగింది, కారణాలు ఏంటి అనేది మాత్రం పోలీసులు, అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే కారులోని గ్యాస్ సిలిండర్ పగిలిపోవడం వల్ల జరిగి ఉండవచ్చని పాకిస్తాన్ స్థానిక మీడియా అనుమానం వ్యక్తం చేస్తోంది. అయితే పోలీసులు మాత్రం వాటిని ధృవీకరించడానికి నిరాకరించారు. ఇస్లామాబాద్‌లో పేలుడు జరగడానికి కేవలం ఒక రోజు ముందు.. అంటే సోమవారం రోజున ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు సమీపంలోని ఖైబర్ పఖ్తునా? ప్రాంతంలో పాకిస్తానీ బలగాలు భారీ ఉగ్రకుట్రను భగం చేశాయి. వానా నగరంలోని ఆర్మీ కాలేజీలో క్యాడెట్‌లను బందీలుగా పట్టుకోవడానికి ఆరుగురు పాకిస్తానీ తాలిబాన్ మిలిటెంట్లు (ఒక ఆత్మాహుతి కారు బాంబర్‌తో సహా) ప్రయత్నాలు చేశారు.

## సుంకాలను వ్యతిరేకించే వారు మూర్ఖులు

తన సుంకాల విధానాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టిగా సమర్థించుకున్నారు. సుంకాలను వ్యతిరేకించే వారిని మూర్ఖులుగా ఆయన అభివర్ణించారు. అమెరికా అత్యంత బలమైన, సంపన్న దేశంగా ఆవతరించడానికి సుంకాలు ఉపకరించాయని చెప్పారు. టారిఫ్‌ల ద్వారా అమెరికాకు అనేక ట్రిలియన్ డాలర్లు సమకూరుతున్నాయని అంటూ ఒక్కో అమెరికన్‌కు రెండు వేల డాలర్ల డివిడెండ్ ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన ట్రూత్ సోషల్ వేదికలో ఓ పోస్ట్ పెట్టారు. తన నాయకత్వంలో అమెరికా ప్రపంచంలో అత్యంత సంపన్నమైన, గౌరవనీయ దేశంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో ఇప్పుడు దాదాపుగా ద్రవ్యోల్బణం అనేదే లేదని, స్టాక్ మార్కెట్ రికార్డు సృష్టించిందని తెలిపారు. 'ఉద్యోగులకు వేతనాలు భారీగా లభిస్తున్నాయి. పదవీ విరమణ ప్రయోజనాల నిమిత్తం వారు తమ జీతంలో కొంత భాగాన్ని పొదుపు, మదుపు చేస్తున్నారు. దీనివల్ల పన్ను ప్రయోజనాలు చేకూరుతాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పొదుపు జరుగుతోంది. సుంకాల ద్వారా దేశానికి అనేక ట్రిలియన్ డాలర్లు వచ్చి పడుతున్నాయి. దీంతో మనకున్న 37 ట్రిలియన్ డాలర్ల అప్పును త్వరలోనే తీర్చడం మొదలు పెడతాం' అని ట్రంప్ వివరించారు. అమెరికాలోకి రికార్డు స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని, దేశవ్యాప్తంగా ప్లాంట్లు, ఫ్యాక్టరీల సంఖ్య పెరుగుతోందని చెప్పారు. అధిక ఆదాయం పొందుతున్న వారు మినహా దేశంలోని ప్రతి ఒక్కరికీ రెండు వేల డాలర్ల చొప్పున అందజేస్తానని హామీ ఇచ్చారు. అయితే ప్రతిపాదిత చెల్లింపులపై ట్రంప్ ఎలాంటి వివరాలు ఇవ్వలేదు.

## భారీగా పతనమైన ధరలు

న్యూఢిల్లీ: దేశంలో ఉల్లి ధరలు ఊహించని స్థాయిలో పతనమవ్వడంతో ఉల్లిరైతులు కన్నీరు పెడుతున్నారు. వేలు, లక్షల రూపాయల పెట్టుబడితో ఉల్లిని సాగు చేస్తే.. తీరా పంట చేతికి వచ్చే సమయానికి ధర భారీగా పడిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఉల్లి, వెల్లుల్లికి కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మధ్యప్రదేశ్ లోని మాల్వా ప్రాంతంలో పాత, కొత్త ఉల్లిపాయల నిల్వలు ఒకేసారి మార్కెట్ కు అమ్మకానికి రావడంతో.. ఉల్లి ధర అమాంతం పడిపోయింది. 6 నెలలుగా ఉల్లి ఉత్పత్తులను నిల్వ చేసినా.. మద్దతు ధర రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. రత్లాం వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్లో ఉల్లి ధర సగటున క్వింటాలుకు కేవలం రూ.600గా నమోదవ్వగా.. కనీస మద్దతు ధర రూ.200కు పతనమైంది. దీని ప్రకారం కిలో ఉల్లి ధర మంగళవారం (నవంబర్ 11) రూ.2 –రూ.6 మధ్య ఉన్నాయి. ఈ ధర బుధవారానికి రూ.1కి పడిపోవడంతో రైతులు ఉల్లిపంటను అమ్మడం కంటే పడేయటం మేలంటున్నారు. కనీస మద్దతు ధర ఇవ్వాలని లేదంటే.. ఆత్మహత్యే శరణ్యమంటూ రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ఓ రైతు 30 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్కు ఒక ట్రాక్టర్ లో తరలించగా దానికి రూ.2000 చెల్లించానని, ఫలితంగా తనకు ఒక క్వింటా ఉల్లికి రూ.250చొప్పున రూ.7500 మాత్రమే వచ్చాయని వాపోయాడు. కానీ.. ప్రస్తుతం మధ్యప్రదేశ్ రిటైల్ మార్కెట్లో కిలోఉల్లి రూ.15 వరకూ ఉండగా.. హౌల్ సేల్ మార్కెట్లలో రూ.10 గా ఉంది.

# దేశ రాజకీయ రంగం నుంచి అతి మితవాదం అదృశ్యం



దేశ రాజకీయ రంగం నుంచి అతి మితవాదం పూర్తిగా అదృశ్యమైందని వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో వ్యాఖ్యానించారు. ఇకపై దేశంలో అతి మితవాదం చురుకైన రాజకీయ శక్తిగా వుండబోదని చెప్పారు. సామ్రాజ్యవాదం నుండి ఎదురయ్యే ముప్పులు, బెదిరింపులను ఎదుర్కొనడమే మితవాదులకు మిగిలిన పని అని ఆయన వ్యాఖ్యానించారు. సమగ్ర బొలివారియన్ బేస్ కమిటీలు (సీబీబీఐ) ఏర్పాటు సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యునైటెడ్ సోషలిస్టు పార్టీ ఆఫ్ వెనిజులా (పీఎస్‌యూవీ) సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. వెనిజులా ప్రజలు ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటారని ఆయన పునరుద్ఘాటించారు. ఈ భావనను వీధుల్లోకి, సోషల్ మీడియాలోకి, దేశ, అంతర్జాతీయ వేదికలపైకి తీసుకెళ్ళాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. అప్పుడే ప్రతిపక్షాల అసలు ఉద్దేశాలు బహిర్గతమవుతాయన్నారు. "మనం నిజాయితీగా మాట్లాడుకుందాం. ఆ అతి మితవాద శక్తులకు మిగిలిందేమిటి? బాంబు దాడులు జరపాలంటూ కేకలు, అమాయకులైన ప్రజలను హతమార్చాలంటూ నినాదాలు ఇవేగా వారికి మిగిలింది? అని మదురో ప్రశ్నించారు. ఇటువంటి అతి మితవాద శక్తులకు అంతర్గతంగా ఎలాంటి రాజకీయ శక్తి లేదన్నారు. అలాగే వారికి సామాజిక లేదా నైతిక బలం కూడా లేదన్నారు. వారికి నాయకత్వం కూడా లేదన్నారు. ఇటువంటి బూటకపు, క్రిమినల్ ఫాసిజం మళ్లీ తలెత్తకుండా మనం చర్యలు తీసుకోవాలని మదురో పిలుపిచ్చారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు



ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఆపరేషన్ మావోయిస్టుల కార్యకలాపాలను అణచివేయడంలో కీలక ముందడుగు అని పోలీసు అధికారులు వెల్లడించారు.పక్కా నిఘా సమాచారంతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపూర్, దంతెవాడ జిల్లాల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు సంయుక్తంగా అడవుల్లోకి వెళ్లాయి. ఉదయం 10 గంటల సమయంలో భద్రతా బలగాలను గమనించిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించగా, బలగాలు దీటుగా ఎదురుకాల్పులు జరిపాయి. సాయంత్రం వరకు కాల్పులు అడపాదడపా కొనసాగాయి.ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్ గన్స్, .303 రైఫిల్స్‌తో పాటు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. మావోయిస్టుల యూనిఫాంలు, కమ్యూనికేషన్ పరికరాలు, విప్లవ సాహిత్యం పుస్తకాలు కూడా లభించాయని తెలిపారు.ఈ ఆపరేషన్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్పందించారు.ప్రస్తుతం మావోయిస్టు సంస్థ నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా నైతికంగా దెబ్బతింది. కేవలం అబూజ్‌మఢ్ అడవుల్లోని కొన్ని ప్రాంతాలకే వారి ఉనికి పరిమితమైంది. నిఘా ఆధారిత ఆపరేషన్ల విజయానికి ఇది నిదర్శనం అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పించుకున్న మావోయిస్టులు పొరుగు జిల్లాల్లోకి ప్రవేశించకుండా అదనపు బలగాలను మోహరించి, అడవులను జల్లెడ పడుతున్నామని ఆయన తెలిపారు.

# ఢిల్లీ పేలుడులో అసలు సూత్రధారి లేడీ డాక్టర్

న్యూఢిల్లీ: నవంబరు 10న హర్యానాలోని ఫరీదాబాద్‌లో భారీ ఎత్తున్న పేలుడు పదార్థాలు లభ్యమైన ఘటనలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌కు చెందిన అదీల్ అహ్మద్ రథర్, ముజామిల్ షకీల్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు.. 2,900 కిలోల పేలుడు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో లక్నోకు చెందిన షహీనా షాహిద్ అనే మహిళా వైద్యురాలిని అరెస్ట్ చేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహమ్మద్ భారత్‌లో మహిళా విభాగం ఏర్పాటు, నియామకాల్లో డాక్టర్ షహీనా కీలక పాత్ర పోషించినట్టు ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. డాక్టర్ షహీనాకు జైషే మహిళా విభాగం 'జమాత్ ఉల్ మొమినాత్' భారత్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నాయి. పాక్‌లో ఈ విభాగానికి మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ చీఫ్‌గా వ్యవహరిస్తోంది. ఢిల్లీ పేలుడులో ఆమె కూడా కీలకంగా వ్యవహరించినట్టు సమాచారం. అధికారులు తెలిపిన ప్రకారం డాక్టర్ షహీనా షాహీద్ లక్నోలోని లాల్ బాగ్‌కు చెందినవారు. ఫరీదాబాద్‌లోని జైషే ఉగ్ర కుట్ర భగం చేసిన తర్వాత ఆమెను అదుపులోకి తీసుకున్నారు. దాడులకు నిధులు, ఉగ్రవాద ఆపరేషన్లను సులభతరం చేయడానికి కీలకంగా వ్యవహరించినట్టు భావిస్తున్నారు. షహీనాకు చెందిన కారులోనే ఏకే-47 రైఫిల్ స్వాధీనం చేసుకున్నారు. అల్-ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తోన్న షహీనాకు.. కశ్మీర్ డాక్టర్ ముజామిల్ గనారు అలియాస్ ముసైబ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నట్టు తెలిసింది. ఫరీదాబాద్‌లో అతడు అద్దెకు తీసుకున్న రెండు గదుల నుంచి 2,900 కిలోల పేలుడు పదార్థాలు లభ్యం కావడం ముజామిల్‌ను అరెస్ట్ చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో కోయిల్‌కు చెందిన ముజామిల్ అల్ ఫలాహ్ యూనివర్సిటీలో వైద్యుడిగా పనిచేస్తున్నారు. శ్రీనగర్‌లో సైనికులను హెచ్చరిస్తూ జైషే మహమ్మద్‌కు మద్దతుగా పోస్టర్లు అతికించిన కేసులో జమ్మూ కశ్మీర్ పోలీసులు అతడ్ని అరెస్ట్ చేయడంలో ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చింది. రైఫిల్, పిస్టల్, పేలుడు పదార్థాలను దాచిపెట్టిన కారును షహీనాదిగా దర్యాప్తు అధికారులు గుర్తించారు. విచారణలో అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా అమ్మోనియం నైట్రేట్‌గా భావిస్తోన్న 350 కిలోల పేలుడు సామాగ్రి, 20 టైమర్లు, ఇతరు అనుమానిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

# 'ఫ్లెష్' పుస్తకానికి బుకర్‌ప్రైజ్





కెనడియన్-హంగరియన్-బ్రిటిష్ రచయిత డేవిడ్ సలై ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్ గెలుపొందారు. తన రచించిన 'ఫ్లెష్' నవలకుగానూ ఈ అవార్డు దక్కింది. సుదీర్ఘంగా సాగే ఒక సాధారణ వ్యక్తి కథ ఇది. ఈ నవల ప్రత్యేక ఏంటంటే రచయిత కొన్ని లైన్ల మధ్య ఖాళీ ఉంచాడు. పాఠకుడు ఆ వ్యక్తికి లోతైన భావాలు, సంఘర్షణలు ఊహించాల్సి ఉంటుంది. అయితే ఆ ఖాళీలు వ్యక్తి జీవితంలో ఏం జరిగి ఉంటుందో తెలిసేలా సులభంగానే రచయిత రూపకల్పన చేశారు. 51 ఏండ్ల డేవిడ్ సలై తుదిపోరులో ఐదుగురు పోటీదారులను అధిగమించి బుకర్ ప్రైజ్‌కు ఎంపికయ్యారు. దీంతో అవార్డు గెలుచుకున్న డేవిడ్‌కు రూ.50,000 పౌండ్లు దక్కనున్నాయి. మొత్తం 153 నవలలు ఈ ప్రైజ్ కోసం పోటీ పడగా ఐరిష్ రచయిత రాడీ డోయల్, సారా జెస్సికా పార్కర్‌లతో కూడిన న్యాయనిర్ణేతలు డైవిడ్ రాసిన 'ఫ్లెష్'ను ఎంపిక చేశారు. ఇందుకోసం జడ్జిలు ఐదుగంటలు సమావేశమయ్యారు. అనంతరం ఏకగ్రీవంగా దీన్ని ఎంపిక చేశారు. అవార్డు ప్రకటించిన అనంతరం న్యాయనిర్ణేత రాడీ డోయల్ మాట్లాడుతూ.. జీవించడం, జీవితానికి సంబంధించిన వింత గురించి 'ఫ్లెష్' పుస్తకం చెబుతుందని పేర్కొన్నారు. ఆంగ్లంలో రాసిన నవలలకు ఏటా బుకర్ ప్రైజ్ ప్రకటిస్తారు. 1969 నుంచి దీన్ని ప్రదానం చేస్తున్నారు. కేవలం ఆంగ్లంలో రాసిన నవలలకే ప్రకటిస్తారు. ఇతర భాషల్లో రాసి ఆంగ్లంలోకి అనువాదమైన నవలలకు ఇంటర్నేషనల్ బుకర్ పురస్కారాన్ని ప్రకటిస్తారు. అయితే యూకే, ఐర్లాండ్ దేశాల్లో ఈ నవలలు పబ్లిష్ అయితేనే ఎంపిక చేస్తారు. కన్నడ రచయిత్రి బాను ముస్తాక్ ఈఏడాది ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ గెలుచుకున్నారు. 'హార్ట్ ల్యాంప్' అనే చిన్న కథల సంకలనానికి గాను ఆమెను ఇది వరించింది.

# 'సర్'కు వ్యతిరేకంగా ఆగ్రహ జ్వాలలు





చెన్నై: ఎన్నికల కమిషన్ తమిళనాడులో చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిరసిస్తూ పాలక డిఎంకె, దాని మిత్రపక్షాలు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించాయి. నిజమైన ఓటర్లను ముఖ్యంగా మైనారిటీ కమ్యూనిటీలకు, ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన వారిని తొలగించే ఉద్దేశ్యంతోనే ఎస్ఐఆర్ చేపట్టారని ఆ పార్టీలు విమర్శించాయి. అనవసరమైన తొందరపాటుతో ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియను నిర్వహిస్తోందని వారు విమర్శించారు. ఎస్ఐఆర్‌ను నిలువరించడం మనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన కర్తవ్యమని ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'ఒకవైపు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును లాక్కునే ప్రమాదం పొంచి వున్నందున ఆ ముప్పునకు వ్యతిరేకంగా చట్టబద్ధమైన, కిందిస్థాయి పోరాటం జరుగుతుంది. మరోవైపు, ఇప్పటికే ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలను నివారించేందుకు వార్ రూమ్, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశాం." అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మదురైలో జరిగిన నిరసనల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక అన్నాడిఎంకె కౌన్సిలర్ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారని చెప్పారు. సిపిఎం నేతల్లో ఒకరు దీని గురించి ఆయనను ప్రశ్నించగా, బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) నుండి తనకు ఈ ఫారాలు అందాయని చెప్పారన్నారు. ఆ ఫారాలను ఆయన ఇచ్చినా వాటిని ఎలా పూర్తి చేయాలో ఆయనకు తెలియదని షణ్ముగం చెప్పారు. ఇదంతా బిజెపి రహస్య ప్రణాళిక అని న్యాయ శాఖ మంత్రి ఎస్.రఘుపతి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, అన్నాడిఎంకె నేత కె.పళనిసామి ఎస్ఐఆర్ ద్వారా సిఎఎను రూపొందించేందుకు బిజెపి ప్రభుత్వానికి సాయపడుతున్నారని విమర్శించారు. దీనివల్ల తమ పార్టీకి కూడా లాభం వుంటుందని వారు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేవలం ప్రతిపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లోనే ఎస్ఐఆర్‌ను ప్రారంభించారని డిఎంకె నేత పొన్ముడి విమర్శించారు.

## ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై దర్యాప్తు సంస్థలు ఉక్కుపాదం.. అమిత్ షా



న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు ఘటనపై కేంద్ర మంత్రి అమిత్ షా మరోసారి స్పందించారు. ఈ పేలుడుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై దర్యాప్తు సంస్థలు ఉక్కుపాదం మోపుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాలు, ముఖ్య ప్రాంతాల్లో భద్రతపై ఉన్నతాధికారులతో ఆయన రెండు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. పేలుడు తర్వాత నెలకొన్న పరిస్థితులను అధికారులు అమిత్ షాకు వివరించారు.ఈ సందర్భంగా అమిత్ షా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఢిల్లీ కారు పేలుడుపై సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటనకు కారకులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి శిక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.కారు బాంబు ఘటనపై ఎన్ఎస్ఐ, ఎన్ఐఏ వంటి దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగినట్లు అమిత్ షా ఇదివరకే వెల్లడించారు. సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ ఈ పేలుడు కేసును జాతీయ దర్యాప్తు సంస్థ అప్పగించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## ఎర్రకోట పరిసరాల్లో బలగాలతో గట్టి బందోబస్తు..



న్యూఢిల్లీ: ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో నవంబర్ 10న హ్యుందాయ్ ఐ20 కారు బ్లాస్ట్ జరిగిన ప్రాంతంలో కేంద్రం భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు కన్పిస్తోంది. ఇవాళ (బుధవారం) ఉదయం అక్కడి దృశ్యాలు మరింత భద్రతా కవచాన్ని తలపిస్తున్నాయి. భారీ సంఖ్యలో సీఆర్పీఎఫ్, ఢిల్లీ పోలీస్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విధుల్లో కొనసాగుతున్నారు. ఎర్రకోటకు వెళ్లే ప్రధాన మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయగా, వాహనాల తనిఖీలు కట్టుదిట్టం చేశారు. పేలుడు ఘటనపై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించారు. సీసీటీవీ ఫుటేజీల విశ్లేషణతో పాటు పేలుడు పదార్థాల మూలం కనుగొనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పౌరుల భద్రత కోసం పోలీస్ అధికారులు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా, ఢిల్లీ కారు బాంబు పేలుడుతో ఇప్పటివరకు 13 మంది మృతి చెందగా పలువురు తీవ్రంగా, గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలకు ఢిల్లీ ప్రభుత్వం రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నారు.

## సంపాదకీయం

# అందరికీ నాణ్యమైన విద్య అందేనా!

సమాజంలో విద్య ప్రాధాన్యతను, ఆవశ్యకతను గుర్తించిన పేద, మధ్య తరగతి బడుగువర్గాలు తమ పిల్లలను చదువుకోసం పంపేక్రమం వేగవంత మయ్యే సమయానికి దేశవ్యాప్తంగా విద్యారంగంలో ప్రయోగాల క్రమం మొదలైంది. తొంభయ్యవ దశకంలో నూతన ఆర్థిక విధానాలు, సరళీకరణ విధానాలు ఊపందుకోవడంతో ఖండాంతర ఆర్థిక సహాయం, ప్రపంచ బ్యాంకు నిబంధనలతో 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డు,' 'అందరికీ చదువు', 'అందరూ చదవాలి–అందరూ ఎదగాలి' లాంటి అందమైన నినాదాలతో ఆకర్షించింది. ఎపెప్, డిపెప్, యస్‌యస్‌ఏ, ఆర్‌యంయస్‌ఏ, లాంటి ప్రాజెక్టులతో పాలక వర్గాలు, ప్రభుత్వ విద్యను ప్రయోగాల పుట్టగా మార్చడమే కాక కేంద్ర బిందువైన ఉపాధ్యాయుడిని నిమిత్తమాత్రుడిని చేశాయి. ఈ పరిస్థితులు కార్పొరేట్ శక్తులకు మంచి అవకాశాన్ని కల్పించినట్లయింది. 'రేపు మీ పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు కావాలంటే మా పాఠశాలల్లో చేర్చండి' అంటూ ఊరిస్తూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి దాకా తమ పిల్లలను ప్రయివేటు బాటపట్టే పరిస్థితులు కల్పించారు. ఇక ఉన్నత వర్గాలకోసమైతే మొత్తం పాఠశాల భవనం ప్రాంగణం చలువ పందిళ్ల, ఎయిర్ కండిషన్డ్‌లతో 'స్టార్' 'గ్లోబల్' స్కూళ్లు వెలిసినవి. నేడు హైద్రాబాద్ నగరంలో 5వ తరగతి విద్యార్థికి సంవత్సరానికి 5 లక్షలు, 8వ తరగతి విద్యార్థికి 8.5 లక్షల చొప్పున వార్షిక ఫీజు వసూలు చేసే ప్రయివేటు స్కూళ్లు ఉన్నాయంటే నమ్మశక్యం కాకున్నా, నమ్మి తీరాల్సిందే! ఇక తక్కువ ఆదాయమున్న వర్గాలు సైతం అప్పు సప్పుతోనైనా చదివించుకోగలిగే స్కూళ్లను వెతుక్కోవడంతో ప్రయివేటు పాఠశాలలు లేని మండల కేంద్రాలు, ఓ మోస్తరు పెద్ద గ్రామ పంచాయతీలు వెతికినా దొరకని పరిస్థితిగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో 2014–15లో 24.85 లక్షల విద్యార్థులుండగా, పదేండ్లలో ఆ సంఖ్య పదహారు లక్షలకు తగ్గింది. అదే ప్రయివేటులో 31.17 లక్షల నుండి 36.26 లక్షలకు పెరిగింది. ఇరుకు గదులు, అపార్ట్‌మెంట్‌లలోకి చేరిన పాఠశాలలు, పట్టణాల్లోనైతే గల్లీ గల్లీకో స్కూల్ చందంగా మారింది. ఇదే సందర్భంలో సబ్బండ వర్గాల ఆకాంక్షలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలంపాటు కె.జి. నుంచి పి.జి. వరకు అందరికీ ఒకేవిధమైన విద్య నూతన ప్రభుత్వ లక్ష్యమంటూ గొప్పగా ఊరించి ఎంతటి నిర్లక్ష్యానికి గురైందో ఇది వరకే చాలాసార్లు చెప్పు కున్నాం. ఆ నిర్లక్ష్యం, పర్యవసానాలకు చికిత్స చేయడమే లక్ష్యంగా ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించి నూతన ప్రభుత్వానికి అవకాశమిచ్చినారన్నది వాస్తవం. కానీ, నూతన ప్రభుత్వం వచ్చి రెండేండ్లవుతున్నా విద్యారంగం ఉదాసీనత నుండి ఇంకా బయట పడలేదు. సమాజాభివృద్ధికి విద్య మూల స్తంభంలాంటిదని చెపుతూనే అవసరమైన కనీస నిర్మాణాత్మక చర్యల విషయంలో కూడా నిర్లిప్త వైఖరి కొనసాగుతున్నది. విద్యారంగంలో సంస్కరణలకోసం రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో రిటైర్డ్ ఐఏయస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలో ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయం స్థాయి వరకు నాణ్యమైన విద్య లక్ష్యంగా అవసరమైన సంస్కరణలతో ఒక సమగ్ర విధాన రూపకల్పనకోసం 'తెలంగాణ విద్యా కమిషన్' ఏర్పాటు చేయబడిరది. ఈ కమిషన్ ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు తదితర గ్రూపులతో విస్తృత చర్చల ద్వారా చేసిన అభిప్రాయసేకరణతో ఏప్రిల్ 2025లో ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈలోగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమైంది. అద్దె భవనాల్లో ఉన్న అన్ని రకాల గురుకులాలకోసం ప్రభుత్వం స్వంత భవనాలను నిర్మించాలనే నిర్ణయం అవశ్యకమైనదైనా, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల విధివిధానాలకు సంబంధించి విద్యాశాఖకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చినట్లు లేదు. 'నూతన జాతీయ విద్యావిధానం–2020ః నేపథ్యంలో "తెలంగాణ రైజింగ్–2047" లక్ష్యంగా తెలంగాణ విద్యారంగ నిర్దిష్ట అవసరాలు, ఆకాంక్షలకనుగుణంగా మార్గనిర్దేశానికి, రాష్ట్ర విద్యావిధాన' రూపకల్పనకంటూ ఆగస్టు చివరన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావు చైర్మన్‌గా ఏడుగురు సభ్యులతో మరో కమిటీ నియమించబడింది. దీనికి మళ్లీ వర్కింగ్ కమిటీల పేరుతో రిటైర్డ్ ఉన్నతాధికారులు, విద్యా రంగ ప్రముఖులు, కన్వీనర్లుగా పదకొండు కమిటీలు ఏర్పాటు చేసింది. ఇవన్నీ విద్యావిధాన రూపకల్పన కోసం చేస్తున్న విస్తృత ప్రయత్నాలని పిస్తున్నా క్షేత్ర స్థాయి ఆచరణకు సంబంధించిన ప్రభావవంతమైన చర్యలేవీలేవు. ఉపాధ్యాయ నియామకాలు, బదిలీలు– పదోన్నతులు, పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సరఫరా, పారిశుధ్య పని సిబ్బంది కేటాయింపులు తప్ప రెండేండ్లలో విద్యారంగంలో మార్పులు శూన్యం. రెండు దశాబ్దాలుగా మండల, డివిజన్ స్థాయి పర్యవేక్షణాధికారుల పోస్టులు, దశాబ్దకాలంగా డిఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనికి సంబంధించిన పని భారమంతా ఉపాధ్యాయులపైనే అదనంగా పడుతున్నది. మరి ఇది బడుగులు, అట్టడుగు వర్గాలు, బీదల చదువులపట్ల నిర్లక్ష్యం కాదా? ఈ నిర్లక్ష్యాన్నే మనాలి? చెప్పేమాటలు గొప్పగానే అనిపించినా వాస్తవ పరిస్థితులు ఉపాధ్యా యులు, విద్యాభిమా నులను అయో మయానికి, ఆందోళనకు గురిచేస్తున్నవి.

ఈ సమస్యలకుతోడు బోధనాభ్యసన పరిస్థితులకు సంబంధించి కొత్తగా ఉపాధ్యా య వృత్తిలో చేరడం పట్ల నిరాసక్తత, ఉపాధ్యా యులుగా ఉన్నవారు వృత్తిని వదులుతున్నా రంటూ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తి పట్ల నిస్సహాయత, నిరాసక్తతపై ఈ మధ్య ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో ప్రచురించబడ్డ ఎన్‌సిఈఆర్‌టి పూర్వ డైరెక్టర్ ప్రొ.కృష్ణ కుమార్‌గారి వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకు సంబంధించి ప్రమాద ఘంటికలను మోగిస్తున్నది. ముఖ్యంగా వివిధ బోధనా కార్యక్రమాల పేరుతో అమలుచేస్తున్న ఎఫ్‌ఎల్‌యన్, తొలిమెట్టు, బేస్‌లైన్ పరీక్షలు, కొత్తగా ఫేసి యల్ రికగ్నిషన్ సర్వీసు (ఎఫ్‌ఆర్‌యస్)ల ద్వారా హాజరు నమోదు లాంటి వాటి మూలంగా బోధనా సమయం తగ్గిపోతుందనే భావన ఉపాధ్యాయులకు కలుగుతున్నది. దీనికితోడు నిరంతరం మళ్లీ మళ్లీ నివేదికలు పంపడం, ఫారాలు నింపడం, సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లాంటివి బోధన విద్యార్థిపై కేంద్రీకరణకు ఆటంకంగా మారడమే కాక సగటు ఉపాధ్యాయుడికి చికాకు కల్పించేవిగా మారుతున్న క్రమాన్ని మనం చూస్తున్నాం. కృష్ణకుమార్ మాటల్లో "బోధన స్థితిగతుల మూలంగా నిరాశతో తమ ఉద్యోగాన్ని వదిలివెళ్తున్నవారి మూలంగా ఒక నిశ్శబ్ద సంక్షోభాన్ని గమనించవచ్చు. రెండు దశాబ్దాల క్రితమే ఈ ధోరణి ప్రారంభమైనట్లు యునెస్కోసైతం గుర్తించినట్లు తమ అధికారిక జర్నల్‌లో ప్రచురించిన ప్రపంచ వ్యాప్త సర్వే స్థితిగతుల వివరాలను బట్టి తెలుస్తున్నది." ఈ పరిస్థితుల్లో పాఠశాల భవనాల నిర్మాణంతోపాటు క్షేత్రస్థాయి బోధనా స్థితిగతులు, ఉపాధ్యాయుల అందుబాటు, మార్గదర్శక పర్య వేక్షణ పరిస్థితులను చక్కదిద్దాలి. రాష్ట్రస్థాయి ఉన్నతాధి కారులుసైతం ఆఫీసులో దస్తావేజుల పరిశీలనకే సమయాన్ని కేటాయించడం కాకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణలో కనీసంగానైనా ఉండాలి. ఉపాధ్యాయు లను కేవలం సేవలందించే వారిగాకుండా భవిష్యత్ పౌరులకు నిర్దేశకులుగా విద్యారంగంలో వారి అభిప్రాయాలకవసరమైన ప్రాధాన్యతనీయాలి.

# దేశ విదేశాల్లో రాణించిన టంగుటూరి

భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్య కారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొంద దానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె. టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 – ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు. ఆమె నవంబర్13,1925లో రాజమండ్రి లో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏట నుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయం లోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడం చేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూం డడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్ఠలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనే వారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్త పోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్ట దీపుడు, మరదలి పెళ్లి, భక్తరామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'నేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికా దేవిగా నాటకాల్లో నటించేది. లలిత గీతాలు యాభై, దేశభక్తి గీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి.నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలిత గీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ



ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వ లేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీక రించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది.పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకు రాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్టావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో, వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువు గారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకు రావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరం బాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వుందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వం దోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూని వర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది. సూర్యకుమారి ఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది. ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలల పాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూరగొనే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యా సంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

# దయతో నిండిన హృదయం శాంతిమయ ప్రపంచానికి మార్గం

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 13న "ప్రపంచ దయ దినోత్సవం"ను జరుపుకుంటారు. ఈ రోజు మానవజాతి మధ్య ప్రేమ, సానుభూతి, కరుణ, పరస్పర గౌరవం వంటి విలువలను గుర్తు చేస్తూ, మానవతా స్ఫూర్తిని మరలా నూరిపోసే పుణ్యదినం. వేగంగా మారుతున్న ప్రపంచంలో మనిషి స్వార్థం, అసహనం, హింస వంటి ప్రవృత్తులకు లోనవుతున్న నేపథ్యంలో, ఈ దయ దినోత్సవం మానవ మనస్సును పునరుద్ధరించే స్మరణ దినంగా నిలుస్తుంది. దయ దినోత్సవ ఆవిర్భావానికి చరిత్రాత్మక నేపథ్యం ఉంది. 1997లో జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన ప్రపంచ మానవతా సంస్థల సమావేశంలో "వరల్డ్ కైండ్నెస్ మూవ్‌మెంట్" అనే అంతర్జాతీయ సంఘం స్థాపించ బడింది. ఈ సంస్థలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, భారతదేశం, సింగపూర్, యుకె, ఫ్రాన్స్ వంటి 30కిపైగా దేశాల సామాజిక సంస్థలు సభ్యులయ్యాయి. 1998లో ఈ సంఘం ప్రతిపాదన మేరకు నవంబర్ 13ను 'వరల్డ్ కైండ్నెస్ డే' గా జరుపు కోవాలని నిర్ణయించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఈ దినాన్ని గుర్తుగా సేవా కార్యక్రమాలు, సాంఘిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దయ అంటే కేవలం సహాయం చేయడం మాత్రమే కాదు. ఇతరుల బాధను మన హృదయంలో అనుభూతి చెందడం, త్యాగానికి సిద్ధపడటం, మాటలతో ధైర్యం చెప్పడం కూడా దయలో భాగమే. చిన్న చిన్న దయా చర్యలు పెద్ద సామాజిక మార్పులకు కారణమవుతాయి. ఉదాహరణకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, వృద్ధాశ్రమాల్లో సేవ చేయడం, పాఠశాలలలో పేద పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం ఇవన్నీ మనిషి మనసులో దయా విత్తనాలను నాటుతాయి. ప్రపంచ వ్యాప్తంగా జరిపిన సర్వేలు చెబుతున్నాయి దయా చర్యలు ఎక్కువగా ఉన్న సమాజాల్లో నేరాల శాతం తక్కువగా ఉంటుందని. 2023లో "వరల్డ్ హ్యాపినెస్ ఇండెక్స్"లో ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్లాండ్ వంటి దేశాలు ముందంజలో ఉండటానికి కారణం అక్కడ ప్రజల మధ్య పరస్పర దయా భావం అధికంగా ఉండటమేనని నిపుణులు అభిప్రాయ పడ్డారు. మరోవైపు, యుద్ధాలు, ద్వేష రాజకీయాలు, సామాజిక అసమానతలు పెరుగుతున్న దేశాల్లో దయా సంస్కారం క్షీణిస్తున్నదని ఐక్యరాజ్య సమితి 2024లో విడుదల చేసిన "గ్లోబల్ హ్యూమానిటీ రిపోర్ట్"లో స్పష్టం చేసింది. భారతీయ సంస్కృతిలో దయను అత్యున్నతమైన మానవ ధర్మంగా పరిగణించారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు దయను మానవతకు మూల సూత్రంగా ప్రతిపాదించాయి. మహా భారతంలో "అహింసా పరమో ధర్మః" అని వాక్యం, దయను సర్వోన్నత ధర్మంగా స్థాపించింది. బౌద్ధ ధర్మం "కరుణ" అనే సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చింది. గౌతమ బుద్ధుడు "సర్వభూతేషు కరుణా" అని బోధించిన మాటలు నేటికీ ప్రామాణ్యాన్ని కోల్పోలేదు. జైనమతం "అనుకంప" అనే భావనను ప్రతిపాదించి, ప్రాణికి హాని చేయరాదని బోధించింది. సాహిత్యకారులు, తత్త్వవేత్తలు కూడా దయను మానవ జీవితానికి మూల స్తంభమని ప్రతిపాదించారు. తులసీదాసు "దయా ధర్మ కా మూల హై" అని చెప్పగా, మన తెలుగు సాహిత్యంలో వేమన, పోతులూరి వీరబ్రహ్మం, త్యాగరాజు కీర్తనల్లోనూ దయా సూత్రాలు ప్రతిధ్వనించాయి. భారత దేశంలో ప్రతి రాష్ట్రంలోనూ ఈ దినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులలో సానుభూతి, సహానుభూతి విలువలను బోధించేందుకు ప్రత్యేక తరగతులు, చిత్ర ప్రదర్శనలు, సేవా శిబిరాలు జరుగు తున్నాయి. "రాండమ్ యాక్ట్ ఆఫ్ కైండ్నెస్" పేరుతో యువతలో యాదృచ్ఛిక దయా చర్యల ప్రాధాన్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్ లోని కొన్ని విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం ఈ రోజున నిరాశ్రయులకు ఆహారం అందించే కార్యక్రమాలు చేపడుతున్నాయి. కొన్నిచోట్ల రక్తదాన శిబిరాలు, వృక్షారోపణలు కూడా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్‌లు విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ రోజు తమ దయా చర్యలను పంచుకుంటూ ప్రపంచ మానవతకు స్ఫూర్తి నింపుతున్నారు. అమెరికాలోని »Kindness Foundation 2024లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో ఈ దినోత్సవం గుర్తింపుతో కనీసం 25 మిలియన్ల మంది సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో యుద్ధాలు, జాత్యహంకారం, సాంకేతిక ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో దయ




అనే మానవతా విలువ అత్యంత అవసరమైంది. మనిషి రోబోట్‌లా మారుతున్న ఈ యుగంలో మనసులో దయ అనే శక్తి ఉన్నంతకాలం మానవత్వం నిలుస్తుంది. కుటుంబంలో పెద్దవారిని గౌరవించడం, పిల్లలకు ప్రేమతో పాఠం చెప్పడం, పశువులను కాపాడడం, ప్రకృతిని సంరక్షించడం ం ఇవన్నీ దయ యొక్క వివిధ రూపాలు. ఈ దినోత్సవం మనకు గుర్తు చేసే ప్రధాన పాఠం మనలో దయ ఉంటేనే సమాజం శాంతియుతంగా ఉంటుంది. మనసులో ప్రేమ, చేతిలో దయ, చూపులో కరుణ ఉంటే ప్రపంచం స్వర్గంలా మారుతుంది. దయ కేవలం ఒక సద్గుణం కాదు, అది మానవజాతి ఉనికికి ఆధారం. ప్రతి మనిషి తన దైన జీవితంలో చిన్న దయా చర్యను ఆచరిస్తే సమాజం సుశీలంగా, సహనంతో, శాంతితో నిండిపోతుంది. అందుకే నవంబర్ 13 కేవలం ఒక తేదీ కాదు అది మనిషి మనసును మానవత్వం వైపు మలిచే సంస్కార దినం. దయతో నిండిన మనసే నిజమైన భక్తి, సేవే నిజమైన పూజ. మనం ఇతరుల కోసం ఒక క్షణం ఆగితే, ఒక హృదయం సంతోషిస్తే, అదే ప్రపంచ దయ దినోత్సవానికి సార్థకత.

# అనన్య సామాన్యం పురిపండా సాహిత్య

తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలందించిన మహానుభావులలో పురిపండా అప్పల స్వామి ప్రముఖులు. రచయితగా, పాత్రి కేయులుగా, పత్రికా నిర్వాహ కులుగా, రచయితల సంఘం అధ్యక్షులుగా, గ్రంథాలయ స్థాపకులుగా, గ్రాంథిక తెలుగు భాషా వాదిగా, బహుభాషా కోవిదులు గానే గాక, మహాత్మ గాంధీ నేతృత్వంలో చేపట్టిన స్వాతంత్ర్య ఉద్యమ కార్య క్రమాలలో జాతీయ వాదిగా క్రియా శీలక పాత్రలు పోషించారు. పురిపండా అప్పలస్వామి ( నవంబరు 13, 1904 – నవంబరు 18, 1982) విజయనగరం జిల్లా, సాలూరు గ్రామంలో నవంబరు 13, 1904 సంవత్సరంలో జన్మించారు. అక్కడే విద్యాభ్యాసం కొంతకాలం జరిపి, పిదప స్వయంకృషితో ఆంధ్ర, సంస్కృతాలలోనే గాక ఒరియా, హిందీ, బెంగాలీ, ఆంగ్ల భాషలలో పాండిత్యాన్ని ఆర్జించారు. మహాత్మాగాంధీ నిర్వహించిన సహాయ నిరాకర ణోద్యమం, హరిజనోద్యమం, ఖాదీ ప్రచారము లలో అత్యంత శ్రద్ధతో పాల్గొన్నారు.

విశాఖపట్నంలో అఖిల భారత చరఖా సంఘం వారి ఖాదీ భాండాగారంలో నిర్వహకు డుగా కొంతకాలం పనిచేశారు. పత్రికా రంగంలో ఆయన తన ప్రతిభను ప్రదర్శించారు. విశాఖ పట్నం నుండి వెలువడిన 'స్వశక్తి' అను జాతీయ వారపత్రికకు సహాయ సంపాదకుడుగా కొంత కాలం పనిచేశారు. 'ఆంధ్రపత్రిక' కు విలేఖరిగా పన్నెండేళ్ళు వ్యవహరించారు. 'సత్యవాణి' పత్రికను నిర్వహిస్తూ, ఆయన రాసిన సంపాదక వ్యాసాలు పునర్ముద్రణ గౌరవాన్ని పొందాయి. ఆయన ప్రచురించిన 'వైశాఖి' మాసపత్రిక సారస్వత ప్రియుల మన్ననలను పొందింది. గ్రంథాలయోద్యమంలో ఆయన సాగించిన కృషి ప్రశంసనీయం. మంతెన ఆదినారాయణ స్వామి స్థాపించిన ఆంధ్రప్రదేశ్ ప్రథమ గ్రంథాలయాన్ని, 'కవితా సమితి' గ్రంథాలయాన్ని ఆయన అభివృద్ధి పరచారు. శ్రీరామవరం, పార్వతీ పురంల లోని గ్రంథాలయాలను పెంపొందించారు. మరకాం గ్రామాన ఒక గ్రంథాలయాన్ని స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ యావజ్జీవ గౌరవ సభ్యులుగా ఎన్నుకోబడినారు. ఆయన సాహిత్య రంగంలో సాధించిన కృషి అనన్య సామాన్యం.15 ఏళ్ళ ప్రాయంలోనే తెలుగులో గద్యపద్య రచనను శ్రీకారం చుట్టారు. 1928 వరకు ఆయన గ్రాంథిక భాషావాది. గిడుగు వెంకట రామమూర్తిని పరిచయంతో, ఆయనతో ప్రభావితుడై తన సాహిత్య కృషిని వ్యావహారిక భాషలోనే సాగించారు. కందపద్య మయమైన 'రాట్న పతాకం' ఆయన తొలి రచన. ప్రముఖ రచనలలో 'సౌదామిని' ఆంగ్లంలోకే కాక హిందీ, ఒరియా భాషలలోకి కూడా అనువదింపబడి పెక్కు ముద్రణలను పొందింది. కేంద్ర సాహిత్య అకాడమీ కోరికపై 'అమృత సంతానం', 'మట్టి మనుష్యులు' అనే ఒరియా నుండి తెనిగించారు. వంగసాహిత్య చరిత్ర, ఒరియా సాహిత్య చరిత్రలను తెలుగులో రచించారు. అలాగే ఆంధ్ర సాహిత్య చరిత్రను ఒరియా భాషలో రచించి తెలుగు సాహిత్యంతో పరిచయాన్ని ఒరియా పండితులకు కల్పించారు. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి వ్యవహారిక భాషలో రచించుటకు పూనుకొన్న సంస్కృత భారతానువాదం శాస్త్రి మరణం వలన అసమగ్రంగా నిలిచిపోగా, మిగిలిన పదిహేను స్నర పర్వాలను రచించి పూర్తిచేశారు. రాట్న పతాకంబీ మహమ్మద్ చరిత్రబీ సౌదామినిబీ ఒరియా పాటలుబీ జగద్గురు శంకరాచార్యబీ ఛెతిమాణ అఠంగుఠబీ విశ్వకళావీధిబీ హంగేరీ విప్లవంబీ దేవీ భాగవతంబీ పురిపండా భాగవతముబీ పురిపండా వ్యావహారికాంధ్ర మహాభారతంబీ శ్రీమద్భాగవతముబీ వ్యావహారి కాంధ్ర వాల్మీకి రామాయణంబీ అమృత సంతానం (అనువాదం)బీ మట్టి మనుష్యులు (అనువాదం)బీ వంగ సాహిత్య చరిత్రబీ ఒడియా సాహిత్య చరిత్రబీ భగవద్గీత తదితరాలు పురిపండా ప్రముఖ రచనలు. ఆయన విశాఖ రచయితల సంఘానికి కొంతకాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర ప్రదేశ్ లలితకళా అకాడమీ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో కార్యవర్గ సంఘాలలో సభ్యత్వాలను పొందారు. పురిపండా నవంబరు 18, 1982 సంవత్సరంలో పరమ పదించారు. ఆయనకు ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ పురస్కారం ప్రదానం చేసింది. ఆయన శతజయంతి ఉత్సవాలు విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించగా, ఆ సందర్భంగా ఆయన జీవితచరిత్ర, సాహిత్యం గురించిన ద్వా.నా.శాస్త్రి రచించిన పుస్తకం విడుదల చేశారు. పురిపండా విగ్రహాన్ని బీచ్ రోడ్డులో ప్రతిష్ఠించారు.

# బాధిత కుటుంబనికి అండగా!



రాయపర్తి నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో నిరుపేద కుటుంబనికి చెందిన దివ్యంగుడైన బండారి రాజు భార్య బండారి రామ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, ఫౌండేషన్ ప్రతినిధి ఎండి యూసుఫ్, నాయకులు చిన్నల ఉప్పలయ్య, ఎండీ అక్బర్, ఐత కుమార్, చందు మల్లేష్, మైస వెంకటేశం, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, కస్రబోయిన కుమార్, కుంట రాంబాబు, పిరని వెంకన్న, బండారి అశోక్, చందు లక్ష్మన్, గారే నరేష్, ఎర్రబోయిన సంపత్, పెద్దగోని జీవన్ ఎండీ యకూబ్, ముద్రబోయిన వీరస్వామి, ఎండీ ఖాజా, చిన్నాల సాయిలు, ముద్రబోయిన మారయ్య, ముద్రబోయిన కొమురయ్య, తుమ్మల కొమురయ్య, కుక్కల ఎల్లయ్య, పయ్యావుల కుమార్, బండి సింహాద్రి, కస్రబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గద్వాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): గట్టు మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు బుధవారం రోజు గట్టు మండల పరిధిలోని గ్రామంలో పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బర్రెలు ఆవులు ఎద్దులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు పశు వైద్య అధికారి వెటర్నరీ సర్జన్ డాక్టర్ నవీన్ చంద్ర, డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పశు వైద్యా అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పశు పోషకులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయి. అన్నారు వీటిని సకాలంలో పాటించడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి, పాడిద్వారా లాభాలు కూడా పెరుగుతాయి పశువైద్యాధి కారుల ముఖ్య సూచనలు పశువులకు సమయానికి టీకాలు వేయడం చాలా ముఖ్యం. ఫుట్ అండ్ మౌత్ డిసీజ్, హెచ్ఎస్, బి.క్యూ వంటి టీకాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు నట్టల నివారణ మందులు సంవత్సరానికి మూడుసార్లు తప్పక ఇవ్వాలి. ఇవి అంతర బాహ్య పరాన్నజీవుల నుంచి రక్షణ కల్పిస్తాయి అన్నారు వైద్యులు సూచించిన విధంగా కృత్రిమ గర్భధారణ సేవలు తీసుకోవాలి. ఇది మెరుగైన సంతానాన్ని పొందడంలో సహాయపడుతుంది దాణా ఆహార నియంత్రణలో పశువైద్య సలహా తీసుకోవడం వల్ల పశు వుల పాలు ఉత్పత్తి పెరుగుతుంది పశువుల్లో జ్వరం కుంటు తనం లేదా ఆహారం తినకపోవడం వంటి లక్షణాలు గమనిస్తే



వెంటనే సమీప ప్రభుత్వ పశువైద్య ఆస్పత్రిని సంప్రదించాలి ప్రభుత్వ సేవలు గ్రామీణ పట్టణ ప్రాంతాల రైతులందరికీ ఉచిత చికిత్స లభిస్తుంది. ఆదాయ పరిమితి లేదు అన్నారు. నివారణ చర్యలు పశువుల నివాస ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. మొత్తం మీద, పశువైద్యాధికారులు సూచించిన ఈ చర్యలను తరచుగా పాటించడం పశువుల ఆరోగ్యం, ఉత్పాదకత రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుంది అన్నారు. పశువులకు వైద్య పరీక్షలు చేయించుకున్న రైతులు 22 మంది ఎద్దులు 90 బర్రెలు 15 మొత్తం 105 పశువులకు టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పృధ్వి, కనక రాజు, బీమన్నా, గోపాల మిత్ర భవిష్య భారత్ సిబ్బంది హాలింపాష సి ఓ నక్క తిప్పన్న దితరులు పాలుగోన్నారు.

# పాఠశాలకు నారాయణపేట లయన్స్ క్లబ్ చేయూత




నారాయణపేట టౌన్ నవంబర్ 12( వుదయం ప్రతినిధి): జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నారాయణపేట లైన్స్ క్లబ్ వారు పాఠశాల విద్యార్థులకు సంపూర్ణ త్రాగునీటి వసతి కల్పించుటకు 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ బుధవారం వితరణ చేశారు.ఈ సందర్భంగా నారాయణపేట లైన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ భట్టడు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు ఉంటుందని విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. బీద విద్యార్థులు ఉన్నచో వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. సేవ కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ వారు ఇచ్చిన 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట లైన్స్ క్లబ్ సెక్రెటరీ సాయినాథ్, ఫాస్ట్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట్ల జగన్మోహన్ రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు కృష్ణమూర్తి,కన్న జగదీష్,సదానంద చారి, ఉపాధ్యాయ బృందము విజయ, మధుసూదన్ రావు,ప్రతాప్, భాను ప్రకాష్, నిర్మల, శశిరేఖ, శ్రీదేవి, శిరీష, మంగళ, నరసింహ విద్యార్థులు పాల్గొన్నారు.

# శివశక్తి సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



జన్నారం, నవంబర్ 12(వుదయం విలేకరి) నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి అండగా నిలిచారు శివశక్తి ఫౌండేషన్ సంస్థ సభ్యులు. జన్నారం మండలంలోని రొటీగూడ గ్రామానికి చెందిన శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సుమారు 46, 000/- రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులు బియ్యం, పప్పు, నూనె, ఉప్పు తదితర వస్తువులను అందజేసి తమ మంచి మనసును చాటుకున్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సేపూరి గోపాల్, పాలాజీ శ్రీనివాసులు మాట్లాడుతూ 2023 శివరాత్రి రోజున శివశక్తి సంస్థ స్థాపించి అప్పటినుండి గ్రామంలోని పేదవారికి అన్ని రకాలుగా అండగా నిలుస్తూ తమ సంస్థ ఆధ్వర్యంలో సహకారం అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో తమ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు తోడుగా నిలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పు సురేష్, ఉప్పు భూమారెడ్డి, గాజుల సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



ఖానాపూర్, నవంబర్ 12(వుదయం విలేఖరి): ఖానాపూర్ నియోజకవర్గం, ఉట్నూర్ మండలం,చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని అమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు బొడ్డు కిరణ్ అన్నారు.ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉట్నూరు పట్టణంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా చిన్నారులకు, నిరుపేదలకు దుప్పట్లు,దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చలి తీవ్రత పెరగడంతో పిల్లలు, ముఖ్యంగా వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అమ్మ వ్యవస్థాపకుడు బొడ్డు కిరణ్ మానవత్వానికి తాసిల్దార్ తో పాటు పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో చందు, సన, గోపి, పృధ్వీ, ధరణి రాజేష్, బొడ్డు నరేష్, సిద్ధం నవీన్, హరి, మరికంటి నారాయణ, సాధని సంతోష్, సూర్య కిరణ్, మల్లికార్జున్, దినేష్, మరికంటి కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నాం..

## - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల, నవంబర్ 12, (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని, ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు. విద్య ఎంతో శక్తివంతమైనదని, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తు బంగారు మయమవుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులకు సహాయంగా నిలవాలని, విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని తెలిపారు. సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని, తద్వారా ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణతో మంచి నైపుణ్యం పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం 51 వేల మంది ఉపాధ్యాయులను నియమించినది తెలిపారు. పాఠశాలలలో అవసరమైన ఫర్నిచర్, ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో అదనపు గదులు నిర్మించడం జరిగిందని, రామకృష్ణాపూర్ లోని గురుకుల పాఠశాలలో 30 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు 15 రోజులలో ప్రతిపాదనలు అందించాలని, విద్యార్థులకు చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యలో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్య, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు ఇతర సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన జూనియర్ కళాశాల అదనపు గదులలో తరగతి గదులు, పరిపాలనా విభాగం, ల్యాబ్ ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 6 వేల నుండి 7 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, కోటపల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాలలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, చెన్నూర్ బాలికల ఆశ్రమ పాఠశాల లలో పనులు జరుగుతున్నాయని, జైపూర్ లోని ఎస్. సి. సంక్షేమ వసతి గృహం కొరకు సి.ఎస్.ఆర్. నిధులు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు వారు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్య అభ్యసించి ఎం. బి. బి. ఎస్. సీటు సాధించడం అభినందనీయమని, ఈ విషయాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునేందుకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యాభివృద్ధికి సౌకర్యాలు

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): మారుమూలు ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్యాభివృద్ధికి పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం మహాదేవపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్యుయల్ డెస్కులు, ఆదివాసీ గిరిజన భవనంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వయాట్రీస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ స్థాయి విద్యా సౌకర్యాలను అందించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థుల కు డ్యూయల్ డెస్క్ లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాలా యాక్టివ్‌గా పనిచేస్తున్నారని అభినందించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాటారం డివిజన్ పరిధిలోని 26 పాఠశాలలకు మొదటి విడతలో 226, రెండో విడతలో 56 డ్యూయల్ డెస్క్ లు అందచేసినట్లు తెలిపారు. తదుపరి ఆదివాసీ గిరిజన భవనంలో మహిళా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఆర్థిక పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. కుట్టుమిషన్లు పొందిన మహిళలు కుట్టుటలో నైపుణ్యం నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టిస్తుండగా, భవిష్యత్తులో బయట కూడా ఆర్డర్లు తీసుకునేంత స్థాయికి చేరాలని ఆశాభావం



వ్యక్తం చేశారు. సంఘాలు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. నాలుగు నెలల తర్వాత ఇంపాక్ట్ స్టడీ నిర్వహించి నివేదిక సమర్పించాలని డిఆర్డీఓ ను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో డ్యూయల్ డెస్క్ లు, కుట్టు మిషన్లు అందించిన వయాట్రీస్ ప్రతినిధి హనీష్ ను అభినందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డీఆర్డీఓ బాలకృష్ణ, ఎంపీడీవో రవీంద్రనాథ్, సిడిపిఓ రాధిక, వయాట్రీస్ సంస్థ ప్రతినిధి హనీష్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాబు, మాజీ జడ్పీటీసీ అరుణ, ఎంపీటీసీ సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యశ్వంత్ దాసరికి "యువ శాంతి దూత" అవార్డు




వరంగల్, నవంబర్ 12 (వుదయం జిల్లా ప్రతినిధి): వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈసిఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ దాసరికి అంతర్జాతీయ శాంతి ప్రోత్సాహక సంస్థ నుండి "యువ శాంతి దూత అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును సంస్థ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ ప్రదానం చేశారు. యశ్వంత్ దాసరి క్రీడా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, శాంతి మరియు సామరస్య విలువలను ప్రోత్సహించినందుకు ఈ గౌరవం లభించింది. యశ్వంత్ దాసరి తల్లిదండ్రులు విజయ్ కుమార్ , వసంత తమ కుమారుడు సాధించిన ఈ గౌరవంపై ఆనందం వ్యక్తం చేశారు. యశ్వంత్ దాసరి మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు గొప్ప ప్రేరణ. భవిష్యత్తులో భారతదేశానికి కీర్తి తేవడానికి ఎయిర్ పిస్టల్ షూటింగ్ రంగంలో మరింత కృషి చేస్తాను," అన్నారు.

# దాతల సహాయంతో మడుపల్లి బస్తి దవాఖానకు బెడ్ డొనేషన్.



మధిర,నవంబర్ 13 (వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ మడపల్లి గ్రామానికి చెందిన (వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్)శీలం వీర వెంకట రెడ్డి తల్లి శీలం భద్రమ్మ జ్ఞాపకార్థం పేద పేషెంట్లకు ఉచితంగా బెడ్ డొనేట్ చేశారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీరాజ్ నాయక్, సిహెచ్ఓ వెంకటేశ్వరరావు,గోవిందు,సరోజినీ మరియు బస్తి దావకాన మెడికల్ ఆఫీసర్ కుసుమ,స్టాఫ్ నర్స్ వెంకట్ లక్ష్మి,సపోర్టింగ్ షాప్ విజయకుమార్ గారు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ






ఖానాపురం, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన లక్ష 33 వేల రూపాయల విలువ గల చెక్కులను మండలంలోని బుధరావుపేట, మనుబోతులగడ్డ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు చెక్కులను ఇరు గ్రామ పార్టీల అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు, ఎస్.కె కమాలుద్దీన్ లు పంపిణీ చేసినట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ తెలిపారు. బుధరావుపేట గ్రామానికి చెందిన నన్నెబోయిన అనసూర్య కుటుంబానికి 20వేలు, తండ జోష్ణ కుటుంబానికి 20వేలు, ఎస్.కె యాకుబ్బి కుటుంబానికి 26వేలు, బండారి శ్రావణి కుటుంబానికి 25వేల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు, అలాగే మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన బొంత ఎల్లమ్మ కుటుంబానికి 16వేలు, వల్లేపు మేఘన కుటుంబానికి 26 వేల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె లాల్ సాహెబ్, సహాయ కార్యదర్శి మేకల వరదయ్య, బ్లాక్ కాంగ్రెస్ సభ్యుడు గిరగని నర్సయ్య, మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, నాయకులు నరగాని సమ్మయ్య, కోడి శ్రీశైలం, ఎస్.కె చాంద్ పాషా, గుడిసె సూరయ్య, గఫూర్, బొంత శీను, భూక్య రాములు, శివరాత్రి ఎల్లస్వామి, పోలు శ్రీను, ఎస్.కె మహబూబ్ పాషా, గోవిందు కుమారస్వామి, వల్లెపు శ్రీను, ఓర్సు సంపత్, ఓర్సు శేఖర్, దూడయ్య, కొరివి ఎల్లయ్య,ఆబోతు రవికుమార్, వేల్పుల యాకన్న, బోదాసు ఉపేందర్, వల్లెపు అనిల్, వల్లెపు సుమన్, ఎస్ కే సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుడికి 50 వేలు ఆర్థిక సహాయం



రాయపర్తి నవంబర్ 12 ( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల పదవతరగతి 1997 -98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బండారి రాజు భార్య బండారి రమ మృతి చెందిన విషయం తెలిసి పేదరికం, లో ఉన్న రాజు కు, వారీ బాల్య మిత్రులు, మేమున్నాము అంటు ఆర్థిక సహాయం గా 50.000 రూపాయలు సహాయం అందించారు . కనీసం రెక్క ఆడితే డొక్కా నిండే తన మిత్రుడి స్థితిని చూసి ఐక్యంగా ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.ఆపదలో ఉన్న బాల్యమిత్రుడి కుటుంబాన్ని ఆర్థిక సహాయంతో ఆదుకున్న పూర్వ విద్యార్థులను గ్రామస్తులందరూ అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు సిహెచ్ రవి, ఎండి రఫీ, ఎండిఅఫ్రోజ్, పి, కర్ణాకర్ రెడ్డి ఎండి, ఫెరోజ్, జే, యాకన్నా , జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే



శాయంపేట,12 (వుదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు(బుధవారం) ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలం గట్లకానిపర్తి, మాందారిపేట, పత్తిపాక, శాయంపేట, మైలారం, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలతో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే. మండల పర్యటనలో భాగంగా శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 62 మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.62,07,192 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# బీసీ రిజర్వేషన్లకై పోరాటం ఉధృతం

-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

-నేడు పెద్దపల్లిలో బీసీ సంక్షేమ సంఘం ధర్నా



పెద్దపల్లి,నవంబర్ 12: (వుదయం ప్రతినిధి): తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు,బీసీల హక్కులు మరియు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి పెద్దపల్లి జిల్లాలో నూతన కార్యవర్గ నియామకం జరిగింది. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జిల్లా మరియు మండల స్థాయిలకు నూతన కార్యవర్గ నియామక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గానికి మరియు పలు మండలాలకు నూతన నాయకులను నియమించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రాల వీరేశం,జిల్లా సహాయ కార్యదర్శులుగా వంగ రవీందర్, కొమ్ము కరుణాకర్,దండే వెంకటేశ్వర్లు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చర్లపల్లి రాజు గౌడ,ధర్మారం మండల ప్రధాన కార్యదర్శి మూల మల్లేశం గౌడ్,ఓదెల మండల ప్రధాన కార్యదర్శి రాపోలు హనుమంతరావును నియమించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్,జిల్లా సలహాదారులు డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ లతో కలిసి నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీల ఐక్యతతోనే హక్కులు సాధించుకోగలమని ఉద్ఘాటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం మేరకు సంఘం పోరాటం చేస్తుందని,రాబోవు రోజుల్లో బీసీ సంఘం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. రిజర్వేషన్ల డిమాండ్ సాధనలో భాగంగా నవంబర్ 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి బీసీ నాయకులు,కార్యకర్తలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీవో వనపర్తి అద్వైత



ఖానాపురం, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీని ఎంపీడీవో వనపర్తి అద్వైత సందర్శించి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న పనుల వివరాలను కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డంపింగ్ యార్డ్ లను పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు అలాగే అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అంగన్వాడి సెంటర్ ను శుభ్రంగా ఉంచుకోలని టీచర్ కు ఆయాకు తెలుపుతూ అంగన్వాడి సరుకులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబితాబేగం, పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్, ఆయా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయం



ఖానాపురం, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జక్కుల సమ్మాలు ఇటీవలే అనారోగ్యంతో మృతి చందగ మృతుని కుటుంబాన్ని గ్రామస్తులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి పార్టీలకు అతీతంగా గ్రామస్తులు 41వేల 100 రూపాయల నగదు 5 క్వింటాళ్ల బియ్యాన్ని మృతుని కుటుంబానికి గ్రామస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిండి కుమార్, బందారపు శ్రీనివాస్, వేల్పుల రాజాలు, మాచర్ల శ్రీనివాస్, భూక్య నరసింహ, బొమ్మెర మునేందర్, గుగులోతు నరేష్, గాడుదుల రమ, చిట్టబోయిన ప్రవీణ్, రాజారాం వేణు, మాచర్ల నరేష్, గుగులోతు వెంకన్న, వేల్పుల చిన్న రాజాలు, కడారి ఐలయ్య, జక్కుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పేట పట్టణంలో వైద్య సేవలు



నారాయణపేట నవంబర్ 12(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణ ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి ఆసుపత్రి ఏర్పాటు చేయించడంతో పట్టణ ప్రజలకు త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.గత కొన్ని నెలల క్రితం పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనములో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడి హాస్పిటల్ నిర్వహణకు ఇంటిగ్రేటేడ్ మార్కెట్ స్థలం అణువుగా లేదని నివేదించడంతో పట్టణంలోని ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ లోనే వైద్య సేవలు అందించేందుకు ఎట్టకేలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.అతి త్వరలో పట్టణ ప్రజలకు వైద్య సేవలు ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అందులో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత పి.ఏ చిట్టెం.మాధవ్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం,సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,సతీష్ గౌడ్ లతో కలిసి బుధవారం వైద్యఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి బిక్షపతి,డాక్టర్. కె.మల్లికార్జున్ పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ భవన సముదాయాన్ని పరిశీంచారు.రాబోయే పక్షం రోజుల్లో ఈ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభయించడం జరుగుతుందని,హాస్పిటల్ లో రోజువారీగా ముగ్గురు ఎంబిబిఎస్ డాక్టర్లతో ఓ.పి వైద్య సేవలు, పేషేంట్ లకు అవసరమైన మందులు అందించడం జరుగుతుందని, అదేవిధంగా అవసరమైన వారికి రక్త పరీక్షలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. రాత్రి వేళల్లో అత్యవసర సేవలు అందించే విధంగా డాక్టర్లు ప్రతి రోజు ఈ హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.వైద్య సేవలు ప్రారంభించేందుకు గాను యుద్ధప్రతిపదికన అన్ని మౌలిక వసతులు సమాకుర్చడం కోసం అధికారులు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ప్రజల ఆరోగ్యం పై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ ఓ డాక్టర్ గా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ప్రజల ఆరోగ్యంపై చిత్త శుద్ధితో పనిచేస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం పేర్కొన్నారు. చిట్టెం.పర్ణిక రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే పేట ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందుతున్నాయన్నారు.పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున సుమారు 9 కోట్ల రూపాయలను మంజూరు చేయించారని,ఆ నిధులతో రాబోయే రెండు నెలల్లో ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనంను కూల్చి వాటి స్థానంలో ప్రసుతి సేవలు, చిన్న పిల్లలకు వైద్యం,అత్యవసర వైద్యసేవలు అందించే విధంగా 30 పడకలతో కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు.గత పాలకులు పట్టణానికి దూరంగా జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేపట్టిన నోరు మెదపలేదని,ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల దృష్టి మళ్ళించి రాజకీయంగా లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో ఆందోళనలను చేస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నారన్నారు.సీనియర్ నాయకులుగా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు ఇచ్చి ప్రోత్సహం అందించకుండా, ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం వారికి తగదన్నారు.

# దేశంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలి,

- పీఎం ధన్ ధాన్య కృషి యోజన ప్రణాళికలను రూపొందించి, పక్కాగా అమలు చేయాలి,
- రైతుల ఆదాయ వృద్ధి లక్ష్యంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజన,
- జిల్లాను వ్యవసాయ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు కృషి చేయాలి,
- నాగర్ కర్నూల్ జిల్లా నోడల్ అధికారి నీతు కుమారి ప్రసాద్,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్ కర్నూల్ నవంబర్ 12(వుదయం ప్రతినిధి)బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన అమలుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ మరియు పీఎం డీడీకేవై జిల్లా నోడల్ అధికారి నీతూ కుమారి ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, ఉద్యాన, సాగునీటి, బ్యాంకింగ్, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో శాఖ వారిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారుఈ సందర్భం గా నీతూ కుమారి ప్రసాద్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనను సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె అధికారులను కోరారు. ప్రతి శాఖాధికారితో ప్రత్యేకంగా చర్చిస్తూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు స్థితిని సమీక్షించారు. జిల్లాలో పీఎం ధన్ ధాన్య కృషి యోజనను సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు, అడ్డంకులు, పరిష్కార మార్గాలను విపులంగా తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా రైతులు లాభదాయకమైన పంటలను సాగు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. తక్కువ వ్యవసాయ ఉత్పాదకత కలిగిన జిల్లాలను గుర్తించి, ఉత్పత్తి పెంచడం, నీటి వినియోగాన్ని సమర్థవంతం చేయడం, మార్కెట్‌కు అనుగుణమైన పంటలపై దృష్టి పెట్టడం లక్ష్యంగా ఈ పథకం రూపొందించబడిందని వివరించారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ఎంపిక చేసి, ప్రతి ఏడాదీ రూ. 24 వేల కోట్ల నిధులను ఆరు సంవత్సరాల పాటు కేటాయిస్తామని తెలిపారు. పీఎం ధన్ ధాన్య కృషి యోజన కింద 11 మంత్రిత్వశాఖల పరిధిలోని 36 పథకాలను సమ్మిళితం చేసి అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ పథకం వ్యవసాయ రంగ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ముఖ్యమని తెలిపారు.రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరచడం, మరియు వ్యవసాయాన్ని లాభదాయక వృత్తిగా మార్చడం పీఎం ధన్ ధాన్య కృషి యోజన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు ఒకే రకమైన పంటలపై ఆధారపడకుండా, వైవిధ్యమైన పంటలను సాగు చేయడం ద్వారా మార్కెట్‌లో మంచి ధరలు పొందవచ్చని తెలిపారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా నీటి వనరుల వినియోగం సమర్థవంతంగా జరుగుతుందని, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఈ పథకం ద్వారా రైతులు మాత్రమే కాకుండా, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ వంటి అనుబంధ రంగాల లబ్ధిదారులు కూడా లాభం పొందగలరు. వీరి ఆదాయ వృద్ధి కూడా సమగ్ర గ్రామీణ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం, ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహించడం, ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో రైతులకు విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో పలు సాగునీటి ప్రాజెక్టులు ఉండటంతో నీటి లభ్యత పుష్కలంగా ఉందని, దీనిని సమర్థంగా వినియోగించి మత్స్య పరిశ్రమ అభివృద్ధి సాధించవచ్చని చెప్పారు. పీఎం ధన్ ధాన్య కృషి యోజన సద్వినియోగం చేసుకుంటే నాగర్ కర్నూల్ జిల్లా దేశంలో వ్యవసాయ అనుబంధ ఉత్పాదక రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్ర పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంతో అనుసంధానం చేసి రైతులకు మరింత సమర్థవంతమైన లాభాలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించాలని, ప్రతి మండలంలో ఉత్పాదకత, పంట వైవిధ్యం, నీటి వనరులు, మార్కెట్ సదుపాయాలు, రుణాల లభ్యత, శీతల గిడ్డంగుల పరిస్థితి వంటి అంశాలను విశ్లేషించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను అధ్యయనం చేస్తూ రైతులకు ప్రయోజనాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పనితీరును నీతూ కుమారి ప్రసాద్ ప్రత్యేకంగా ప్రశంసించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, సాగు వ్యయాలను తగ్గించేందుకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ చూపిస్తున్న కృషి ప్రశంసనీయమని నోడల్ అధికారి నీతు కుమారి ప్రసాద్, అభినందించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలోని 20 మండలాల్లో వ్యవసాయ ఆధారిత పంటల సాగు విస్తీర్ణం, పంటల రకాలు (వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, మిరప), సాగునీటి వనరులు, నేల సాంద్రత, రైతుల స్థితిగతులపై వివరాలు సమర్పించారు. ప్రతి శాఖ వారీగా రూపొందించిన పథకం అమలు ప్రణాళికలను కూడా వివరించారు. జిల్లాలో రానున్న 6 సంవత్సరాల పాటు పంట ఉత్పాదకత పెంచడం, పంటల మార్పిడి, సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించే విధంగా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన అమలుకు పక్కాగా సమగ్ర కార్యాచరణ వార్షిక ప్రణాళికను పకడ్బందీగా రూపొందించి అమలు చేసే ప్రతి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశం చివరిలో జిల్లా స్థాయి అధికారులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. నీతూ కుమారి ప్రసాద్ వారు అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి పీఎం ధన్ ధాన్య కృషి యోజన విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారిని డాక్టర్ రజిని, జిల్లా పశు సమర్థిక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, జిల్లా డైరీ డిడి సత్యనారాయణ రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి ఇతర వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ లిమిటెడ్ లో ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికైన సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



సత్తుపల్లి నవంబర్ 12 (వుదయం ప్రతి నిధి): బి.గంగారం. సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు మరోక ప్రముఖ సాఫ్ట్ వెర్ కంపెనీ అయిన ఇన్ఫోసిస్ లిమిటెడ్ వారి రిక్రూట్మెంట్ డ్రైవ్ లో సాఫ్ట్ వెర్ సిస్టం ఇంజనీర్ (ట్రైనీ ) ఉద్యోగాలకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సియస్ఈ) కంప్యూటర్ సైన్స్, మెషిన్ లెర్నింగ్ (సి యస్ యం)ప్రస్తుతం నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు 04మంది ఎంపికైనట్లు కళాశాల ట్రైనింగ్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి తెలిపారు. ఇన్ఫోసిస్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిదులు విద్యార్థినీ,విద్యార్థులకు జాతీయస్థాయిలో ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగిందని. ఈ ఇంటర్వ్యూలకు కళాశాల నుంచి 52మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరు అయినట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూలను కంపెనీ యొక్క విధానంలో రాతపరీక్ష,టెక్నికల్ రౌండ్, హెచ్ ఆర్ రౌండ్ మరియు మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా సిస్టం ఇంజనీర్ (ట్రైనీ)ఇంజినీర్లుగా 04మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిదులు తెలిపారు. అదేవిధంగా ట్రైనీ ఇంజినీర్లుగా కేటగిరిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సియస్ఈ) విభాగం నుంచి 02, కంప్యూటర్ సైన్స్, మెషిన్ లెర్నింగ్ (సి యస్ యం)విభాగం నుంచి 02మంది మొత్తం 04మంది ఉద్యోగాలు పొందినట్లు కళాశాల సెక్రటరియేట్ & కరస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఈజాతీయస్థాయిలో ఇంటర్వ్యూలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో దాదాపు 562విద్యార్థినీ,విద్యార్థులు ఇంటర్వ్యూ లకు హాజరు అయితే తమ కళాశాల విద్యార్థినీలు మాత్రమే ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. కళాశాల సెక్రటరియేటరి, కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇటువంటి జాతీయస్థాయి రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా సిస్టం ట్రైనీ ఇంజనీర్లుగా కొలువులు సాధిస్తున్న పరంపరలో మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న తమ కళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరచి సిస్టం ట్రైనీ ఇంజనీర్లుగా ఉద్యోగం సాధించారని వీరి యొక్క విద్య నైపుణ్యం క్షుణ్ణంగా పరిశీలించి వినూత్నవిషయాలపై విద్యార్థినీలు కలిగి ఉన్న అవగాహన ద్వారా సిస్టం ట్రైనీ ఇంజినీర్లుగా వివిధ కేటగిరిల్లో ఇంజినీర్లుగా ఉద్యోగానికి ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. చివరి సంవత్సరం పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవలసి ఉంటుందని. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీలు బెంగళూరు, హైదరాబాద్ లలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని. వీరికి జీతం సంవత్సరానికి రూ. 3.6 లక్షల ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్ధసారధిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విదగారు వర్చువల్ గా విద్యార్థినీలు అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అనేక ప్రముఖ సాఫ్ట్ వెర్ సంస్థల సేవలను వినియోగించుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్న్ల్ షిప్ లు మరియు ఇండస్ట్రియల్ టూర్ లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరిశేషారత్నకు మారి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్. యాకూబ్ కళాశాల ఏఐ%ఉ%యంయల్,ఏఐ%ఉ%డియన్ విభాగాధిపతి డాక్టర్ తోటకూరవీరన్న కళాశాల ట్రైనింగ్%ఉ%ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు. డిపార్ట్ మెంట్ ప్లేస్ మెంట్ ఇన్ చార్జీలు, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలిపారు .

## భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ తహసీల్దార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం మహదేవపూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన పరిశీలన నివేదిక ఉండాలని తిరస్కరణ జరిగితే, నవివరమైన కారణాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పౌరులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భూ సంబంధిత ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ రామారావు, నాయబ్ తహశీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్.



సూర్యాపేట నవంబర్ 12(వుదయం): అన్నదాతలకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన గడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామం లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తేమశాతాన్ని పరిశీలించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక్క సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రభుత్వమే 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 25వేల కోట్ల రూపాయలతో సేకరించి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎంసీఏ నిబంధన మేరకు తేమ శాతం 17 రాగానే ధాన్యం కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో రైతుల అకౌంట్లో మద్దతు ధరతో కలిపి బోనస్ డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పొనుగోడు చెరువు లో ఉచిత చేప పిల్లల పంపిణీ ప్రారంభించి చేప పిల్లలు చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ , ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము, తాసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## సత్యమేవ జయతే ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



బెల్లంపల్లి, నవంబర్12 (వుదయం ప్రతినిధి): విద్యార్థినుల్లో దేశభక్తి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో సత్యమేవ జయతే ఫౌండేషన్, ఆధ్వర్యంలో బుధవారం తాండూర్ మండలంలోని ప్రభుత్వ గురుకులం, కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సత్యమేవ జయతే ఫౌండేషన్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆశం అశోక్ మరియు కొమురం భీం జిల్లా ఇంచార్జి మూలమఠం శివ ప్రసాద్ లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం ధర్మం కృషి విజయానికి మూలమని, విద్యార్థులు నిజాయితీ, కృషి మార్గంలో నడిస్తేనే భారత భవిష్యత్తు బలపడుతుందని, పుస్తకాలకతీతంగా ఆలోచించే విద్యార్థినులే దేశ భవిష్యత్తు నిర్ణయిస్తారు. విద్య కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసానికి, సమాజానికి మార్గదర్శకులుగా ఎదగడానికి దోహదం చేస్తాయన్నారు. సేవాస్ఫూర్తి, దేశభక్తి పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్య అతిథిగా ధర్మప్రచారకులు వేణుగోపాల్‌రావు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఇంచార్జి కవిత ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కృషి వాస్ సమస్త ద్వారా రైతులకు శిక్షణ మరియు అవగాహన




దమ్మపేట నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్లారం రైతు వేదిక నందు కృషి వాస్ సంస్థ ద్వారా రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వేల్పుల బాబురావు, శ్రీ పి రవికుమార్, మరియు కృషి వికాస్ కోఆర్డినేటర్ శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ , నరసింహారెడ్డి, రాజశేఖర్, మరియు మండల వ్యవసాయ అధికారి దమ్మపేట మండలంలోని అందరు ఇస్తున్న అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వేల్పుల బాబురావు, మాట్లాడుతూ యాప్ ద్వారా మనం ప్రతి రైతు యొక్క పంట పొలాలని జోగింగ్ చేయడం వలన వెళ్ళినప్పుడు ముందుగా గుర్తించి దానికి నివారణ చర్యలు చేపట్టడానికి వీలుగా ఉంటుందని తెలియజేశారు అదేవిధంగా శ్రీ శ్రీకాంత్, మాట్లాడుతూ కృషి యాప్ ద్వారా రైతులు పెట్టుబడిన తగ్గించి అధునాతనక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతు ముంగిట్లో తీసుకురావడం జరుగుతుందని అదేవిధంగా ఈ కార్యక్రమం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా దమ్మపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది.

## విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అభినందించారు ఈ నెల 13 నుండి 15 తేదీలలో మేడ్చెల్ జిల్లా లో జరిదే రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ మరియు వాలీబాల్ పోటీలకు ఎంపిక ఐన విద్యార్థులు రంజిత్, జీడీ కైలాశ్ లను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అభినందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమైన విషయం ఇంకా కష్ట పడి రాష్ట్ర స్థాయిలో నే కాకుండా జాతీయ స్థాయిలో కూడా రాణించాలని అదేవిధంగా ఆటలతో పాటు చదువు లో కూడా పట్టుదలతో కష్టపడలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ , ఉపాధ్యాయులు బి రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, పీడీ శిరంగి రమేష్, అనిల్,సమ్మయ్య అనిత, షాజహ, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వరరావు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల మైదానంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో గత సంవత్సరం ఎర్ర చెరువు ప్రాంతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని దానిని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం మహాదేవపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల మైదానంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## ఇద్దరు ద్విచక్ర వాహన దొంగల అరెస్ట్.

– 20 లక్షల విలువైన 26 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులులి



సూర్యాపేట నవంబర్ 12 (వుదయం): ఖరీదైన బైకులే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సూర్యాపేట రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ మీడియా సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. సూర్యాపేట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో బుధవారం తెల్లవారుజామున ఇన్స్పెక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ తన బృందంతో తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి అనుమానస్పదంగా వెళుతుండగా అతన్ని ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టం ద్వారా తనిఖీ చేయగా నిందితుడు వేమూరి కృష్ణ చిలుకూరు మండల పరిధిలోని కట్టకొమ్మగూడెం గ్రామానికి చెందినవారడిగా గుర్తించామని అతనిపై గతంలో 150 బైక్ దొంగతనం కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితుడు సూర్యాపేట పట్టణం, ఖమ్మం, మిర్యాలగూడ, నల్గొండ, హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఖరీదైన బైకులే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. 26 మోటార్ సైకిళ్లను తొలగించినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు.

రేకుల శివకుమార్ నకిరేకల్ మండలం లో హెచ్డిఎఫ్సి బ్యాంకులో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ చుట్టుపక్కల వారికి హెచ్డిఎఫ్సి బ్యాంకు వాహనాల రికవరీ ఏజెంట్గా పని చేస్తున్నట్లు నమ్మబలికే వాడని తెలిపారు.

జల్సాలకు అలవాటు పడిన వేమూరి కృష్ణ రద్దీ ప్రదేశాలలో పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగిలించి రేకల శివకుమార్ ద్వారా ఇతరులకు అమ్మి లాభం గడించేవాడని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి ప్రసన్నకుమార్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి.



నవంబర్ 12 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో పర్లపల్లి మాజీ ఎంపీటీసీ దొంగల రాజయ్య తండ్రి ఐలుకొమ్మురు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అదేవిధంగా మొగులపల్లి మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేఖరి రమేష్ తండ్రి సమయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది వారి వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మొరే రవీందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు మండల అధ్యక్షులు మొరే వేణుగోపాల్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు బండారి రవీందర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ మండల ప్రధాన కార్యదర్శ కృష్ణ రెడ్డి వంగ రవి తదితరులు పాల్గొన్నారు

## ఇండస్ వ్యాలీ ఆగ్రో సీడ్స్ ఆధ్వర్యంలో పంట క్షేత్ర ప్రదర్శన




జన్నారం, నవంబర్ 12(వుదయం విలేకరి): జన్నారం మండలం రెండ్లగూడ గ్రామంలో బుధవారం రోజున ముడికే ఐలయ్య వ్యవసాయ క్షేత్రంలో ఇండస్ వ్యాలీ ఆగ్రో సీడ్స్ వారి ఇండస్ అరుణ్(దొడ్డు రకం),ఇండస్ శ్రీవల్లి అనే వరి వంగడాన్ని ఆ కంపెనీ ప్రతినిధులు, ఫర్టిలైజర్స్ యజమానులతో కలిసి పంట క్షేత్ర ప్రదర్శనను నిర్వహించారు. చీడపీడలకు తట్టుకొని అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిబ్యూటర్ సత్యనారాయణ ఫర్టిలైజర్ యాజమానులు మల్యాల రాజన్న,మల్యాల కిరణ్, డీలర్ విజయసాయి ఫర్టిలైజర్స్ యజమాని అఖిల్,కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

## అండర్14 జిల్లా,రాష్ట్ర క్రీడా పోటీలలో భరత్ విద్యార్థులు.




మధిర,నవంబర్ 12(వుదయం ప్రతినిధి): అండర్ 14 క్రీడలలో భరత్ విద్యార్థులు వాలీబాల్ కబడ్డీ మరియు అథ్లెటిక్స్ లో ప్రతిభను చూపించి జిల్లా రాష్ట్రస్థాయిలో భరత్ స్కూల్ విద్యార్థులు పలువురి ప్రశంసలు పొందారు. యరమల శ్రీనివాసరెడ్డి, ఉమ్మినేని కీర్తన వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలకు జిల్లా స్థాయి లో ఎంపిక అయ్యారు100 మీటర్స్ రన్నింగ్ రేస్ లో ఎస్కే.అర్బజ్ జిల్లా స్థాయి నుండి స్టేట్ కాంపిటీషన్ కి ఉమ్మడి ఖమ్మం జిల్లా టీంకు ఎంపికయ్యాడు. జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,పిఈటి నీలిమ తదితరులు అభినందించారు.




# బిజినెస్



## భారత ఐటీ కంపెనీలకు మంచి రోజులు..




భారత ఐటీ రంగంలో మంచి రోజులొచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సరం 2026 రెండో అర్థభాగంలో భారతీ ఐటీ కంపెనీలు మెరుగైనా ఫలితాలను నమోదు చేయవచ్చని సెంట్రమ్ రీసర్చ్ నివేదిక అంచనా వేసింది. ఇందులు ప్రధాన కారణం ఏఐ ఆధారిత ప్రాజెక్టులు , మెరుగైన క్లయింట్ భాగస్వామ్యంతో పాటు విచక్షణా వ్యయంలో పెరుగుదల అని తెలిపింది. దీంతో ఇన్నాళ్లు ప్రపంచ వాణిజ్య అనిశ్చితులతో సతమతమవుతున్న కంపెనీలకు ఉపశమనం లభిస్తుందని చెప్పవచ్చు. చాలా రోజుల తర్వాత కంపెనీలు మెరుగైన ఫలితాలు అందుకోవచ్చనే నివేదిక విడుదలైంది. ఈ ఆర్థిక సంవత్సరం 2026 రెండో అర్థభాగంలో మెరుగైన డీల్స్ వృద్ధిని పెంచే అవకాశం ఉందని నివేదిక నొక్కి చెప్పింది. భారత ఐటీ కంపెనీల వ్యాపారం రెండో అర్థభాగంలో వేగం పుంజుకోనుందని తెలిపింది. అందుకు పెద్ద క్లయింట్లతో భాగస్వామ్యాలు, ఏఐ–ఫస్ట్ సర్వీసులకు పెరుగుతున్న డిమాండ్ ప్రధాన కారణమని నివేదిక తెలిపింది. ' ఏఐ ఆధారిత ప్రాజెక్టులు, క్లయింట్ ఎంగేజ్మెంట్‌లో మెరుగుదల, విచక్షణా వ్యయాల ప్రక్రియలో మెరుగుదల వంటి కారణంలతో భారత ఐటీ కంపెనీల వ్యాపారం ఈ ఆర్థిక ఏడాది రెండో అర్థభాగంలో మెరుగైన ఫలితాలు అందుకోనుంది' అని తన నివేదికలో సెంట్రమ్ రీసర్చ్ పేర్కొంది. భారత ఐటీ కంపెనీలు రికవరీ అయ్యేందుకు ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సెక్టార్లు దోహదం చేస్తాయని నివేదిక తెలిపింది. బలమైన ఒప్పంద పైప్‌లైన్, స్కేలబుల్ ఆధునీకరణ కార్యక్రమాల మద్దతుతో ఐటీ కంపెనీలు వేగంగా రికవరీ అవుతాయని నివేదిక తెలిపింది. అయితే, రిటైల్, ఆటోమోటివ్ సెగ్మెంట్లు ఇప్పటికీ వివిధ కారణాలతో ఒత్తడిలోనే ఉంటాయని పేర్కొంది. క్లౌడ్, డేటా, ఏఐలలో పెట్టుబడులు మధ్యస్థ డిమాండ్ పునరుద్ధరణకు దారితీస్తాయని తెలిపింది. ఐటీ సేవలలో స్థిరమైన వద్ధిని నిర్ధారిస్తాయని, ఈ మార్పు కోసం క్లయింట్ల భాగస్వామ్యం బలంగా ఉందని నివేదిక పేర్కొంది. ఉద్యోగుల నిర్వహణ కూడా స్థిరంగా ఉందని రిపోర్ట్ తెలిపింది.

## పీఎంస్వనిధి పథకాన్ని డిజిటల్ రూపంలో పొందే ఛాన్స్




ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) వీధి వ్యాపారులకు గుడ్‌న్యూస్ ప్రకటించింది. పీఎం స్ట్రీట్ వెండార్స్ ఆత్మనిర్భర్ నిధి (పీఎంస్వనిధి), ఇతరబ్యాంకు సౌకర్యాల కోసం డిజిటల్‌పరిష్కారాలను ప్రారంభించినట్లు ప్రకటనలో వెల్లడించింది. దీనికోసం ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్, ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చామని, దీనివల్ల వీధి వ్యాపారులు భౌతికంగా బ్యాంకు బ్రాంచుల నుంచి మాత్రమే కాకుండా ఇకపై డిజిటల్ మార్గాల ద్వారా ఈ పథకాన్ని మరింత సులభంగా యాక్సెస్ చేయవచ్చని వెల్లడించింది. కోవిడ్–19 మహమ్మారి కారణంగా జీవనోపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు సులభంగా నిధులు లభించేందుకు కేంద్రం తీసుకొచ్చిన పథకమే పీఎంస్వనిధి. బ్యాంకు నిర్ణయంతో దరఖాస్తు, డాక్యుమెంటేషన్ (ఈ–సంతకం), రుణ మంజూరు మొదలైన ప్రక్రియలు సరళంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయి. ఇది తమ జవాబుదారీతనాన్ని, టెక్నాలజీ వినియోగంలో నిబద్ధతను సూచిస్తుందని బ్యాంకు అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## ఐటీ, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ రంగాల్లో వెల్లువెత్తిన కొనుగోళ్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాలతో ముగిశాయి. ఐటీ, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ వంటి కీలక రంగాల్లో కొనుగోళ్ల మద్దతుతో పాటు, సానుకూల అంతర్జాతీయ పరిణామాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. అమెరికాలో సుదీర్ఘ ఫెడరల్ షట్‌డౌన్‌కు ముగింపు పలికే బిల్లును అక్కడి సెనేట్ ఆమోదించడం ప్రపంచ మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపింది.ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్‌ఈ సెన్సెక్స్ 335.97 పాయింట్లు లాభపడి 83,871.32 వద్ద స్థిరపడింది. ఉదయం 83,671.52 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన సెన్సెక్స్, రోజంతా సానుకూలంగా కదిలింది. ఐటీ, ఆటో షేర్లలో నిరంతర కొనుగోళ్ల కారణంగా ఒక దశలో 83,936.47 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. మరోవైపు, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 120 పాయింట్లు వద్ధి చెంది 25,694.95 వద్ద ముగిసింది.ఢిల్లీ పేలుడు ఘటనకు సంబంధించిన ఆందోళనలతో దేశీయ మార్కెట్ మొదట కాస్త బలహీనంగా ప్రారంభమైంది. అయితే, అమెరికాలో షట్‌డౌన్ ముగింపు వంటి సానుకూల అంతర్జాతీయ సంకేతాలతో వెంటనే కోలుకుని, రోజు గరిష్ఠ స్థాయి వద్ద ముగిసింది" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. రెండో త్రైమాసిక ఫలితాల సీజన్ దాదాపు ముగింపు దశకు చేరిందని, విస్తత మార్కెట్ అంచనాలను మించి రాణించడంతో ఇది సానుకూలంగా ముగియనుందని ఆయన అభిప్రాయపడ్డారు.సెన్సెక్స్ బాస్కెట్‌లో బీఈఎల్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌టీ, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.

## జియోతో డబ్బు సంపాదన..

ఈ చిన్న పనితో రూ.72 వస్తూనే ఉంటారు. ముకేశ్ అంబానీ నేతత్వంలోని దిగ్గజ టెలికాం సంస్థ రిలయన్స్ జియో మరో కొత్త తరహా ఆలోచనతో వచ్చింది. జియో డిజిటల్ ఛాంపియన్ పేరుతో సరికొత్త రిఫరల్ ప్రోగ్రామ్ లాంచ్ చేసింది. తమ అధికారిక సోషల్ మీడియా ఛానల్స్ ద్వారా ఈ కొత్త ప్రోగ్రామ్ ప్రకటించింది. తమ యూజర్లు నెట్‌వర్క్ రిఫర్ చేస్తూ వాటిని రివార్డ్స్‌గా మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. జియో స్టార్టర్ ప్యాక్‌లను ఇతరులకు రిఫర్ చేస్తూ కస్టమర్లు డబ్బులు సంపాదించుకోవచ్చు.అలాగే ఇతర బెనిఫిట్స్ సైతం లభిస్తాయి. అలాగే ఈజీమైట్రిప్ భాగస్వామ్యంతో లైఫ్ స్టైల్ రివార్డ్స్ సైతం అందిస్తోంది. ఎవరైనా జియో డిజిటల్ ఛాంపియన్ అయ్యే అవకాశం ఉంటుంది. ఎవరైతే ఇందులో చేరి డబ్బులు, రివార్డులు సంపాదించాలనుకుంటారో వారు జియోకు చెందిన డిజిటల్ ఛాంపియన్ వాట్సాప్ నంబర్ 80103 53535 నంబర్‌కు నఅ అని మెసేజ్ చేయాలి. దీంతో ప్రోగ్రామ్ సంబంధించిన వివ



దీంతో వారికి సంబంధించిన
తమ స్నేహితులు, బంధువుల
షేర్ చేయాల్సి ఉంటుంది. ఎవరైనా
రూ.349తో రీఛార్జ్ చేసుకున్నట్లయి
అంటే రూ.72 వస్తాయి. అలా ఎ
చేసుకుంటే అన్ని సార్లు వస్తూనే ఉం
ఎన్ని రిఫర్స్ అనేది గరిష్ఠ పరిమితి
లేదు. ఎన్నిసార్లైనా లింక్ పంపి
రీఛార్జ్ చేసుకోవచ్చు. రీఛార్జ్ చేసు
ప్రతిసారి రూ.72 చొప్పున డబ
గెలుచుకుంటారు. అలాగే అన్
టెడ్ రివార్డ్స్ పొందవచ్చు.
అదనపు బెనిఫిట్స్ సైతం ఉన్
మీడియా హ్యాండిల్స్‌లో
పేర్లను జియో పోస్ట్ చేస్తు
టాప్–3కి గోవాట్రిప్ లభి
రోజులు రెండు రా
ఈజీమై ట్రిప్ ద్వారా

పొందవచ్చు. కొత్తకస్టమర్లు సైతం ఈరిఫరల్ ప్రోగ్రామ్ బెనిఫిట్స్ పొందవచ్చు. షేర్ చేసిన లింక్ ద్వారా జియో సిమ్ యాక్టివేట్ చేసు కోవడం ద్వారా బెనిఫిట్స్ అందుతాయి.వారు పాపులర్ బ్రాండ్స్ నుంచి ఆఫర్స్ పొందవచ్చు. ఈజీమైట్రిప్ ద్వారా విమాన టికెట్లపై రూ.2,220 తగ్గింపు పొందడంతో పాటు హౌటల్ ఛార్జీలపై 15 శాతం తగ్గింపు లభిస్తుంది. అజియోలో రూ.1000 పైన కొనుగోలు చేస్తే 20 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. స్విగ్గీలో రూ.499పైన ఆర్డర్ చేస్తే రూ.150 తగ్గింపు లభిస్తుంది. అయితే, ఈ బెనిఫిట్స్ క్లెయిమ్ చేసుకోవాలంటే కస్టమర్లు ఆన్‌లైన్ రిఫరల్ లింక్ ద్వారా జియో సిమ్ ఆర్డర్ చేసుకుని సెల్ఫ్ కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది.

## 10 కొత్త బైకులను విడుదల చేయనున్న యమహా


ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ యమహా భారత మార్కెట్లో మరింత వేగంగా విస్తరించడంపై దృష్టి సారించినట్లు వెల్లడించింది. దీనికోసం దేశీయంగా తదుపరి దశ వద్ధి ప్రణాళికలో భాగంగా 2026 చివరి నాటికి ఎలక్ట్రిక్ స్కూటర్లతో పాటు కొత్తగా 10 మోడళ్ల బైకులను విడుదల చేస్తామని ప్రకటనలో తెలిపింది. భారత టూవీలర్ మార్కెట్ మరింత విస్తరించేందుకు, వద్ధి సాధించేందుకు అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా దేశంలో మధ్యతరగతి ఆదాయం పెరుగుతుండటం ఇందుకు దోహదపడుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే తమ అమ్మకాలు 10 శాతం మేర పెరుగుతాయనే నమ్మకం తమకుందని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్, యమహా మోటార్ ఇండియా గ్రూప్ ఛైర్మన్ ఇటారు ఒటాని చెప్పారు. భవిష్యత్తులో ముఖ్యంగా స్కూటర్లు, ప్రీమియం, డీలక్స్ మోటార్‌సైకిళ్లపై దష్టి సారిస్తామని ఆయన తెలిపారు. మొత్తం ప్రపంచ వాహన రంగం వద్ధికే భారత్ కేంద్రంగా ఉంది. అందుకే ప్రీమియం, ఎలక్ట్రిక్ స్కూటర్ల విభాగంపై తాము ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నామన్నారు. కంపెనీ కొత్త ప్రణాళికల్లో భాగంగా 2026 చివరి నాటికి 10 కొత్త మోడళ్లు, 20కి పైగా అప్‌గ్రేడ్ ద్విచక్ర వాహనాలను తీసుకురానుంది. కాగా, కంపెనీ రెండు కొత్త మోటార్‌సైకిళ్లను విడుదల చేసింది.




ఎక్స్‌ఎస్ఆర్155, ఎఫ్‌జెడ్–రేవ్ బైకులను కంపెనీ తీసుకొచ్చింది. 150–160సీసీ సెగ్మెంట్‌లో వీటిని లాంచ్ చేయగా, ఎక్స్‌ఎస్ఆర్ ప్రారంభ ధరను రూ. 1,49,990 (ఎక్స్‌షోరూమ్)గా, ఎఫ్‌జెడ్–రేవ్ ధరను రూ. 1,17,218(ఎక్స్‌హౌరూమ్)గా నిర్ణయించినట్లు కంపెనీ పేర్కొంది.

## జడ్డూపై ఏడాది నిషేధం విధించిన ఐపీఎల్

విజయవంతంగా 18 సీజన్లు పూర్తి చేసుకున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ వచ్చే ఏడాది జరగనుంది. ఈ ఏడాది సీజన్‌కు ముందు మెగా వేలం జరగ్గా.. ఈసారి 2026ఐపీఎల్ కోసం మినీ వేలం జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది డిసెంబర్‌లో మినీ వేలం నిర్వహించనున్నారు. అయితే అంతకుముందు అన్ని ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాను (రిటెన్షన్ లిస్ట్) ప్రకటించాల్సి ఉంటుంది. ఇందుకోసం నవంబర్ 15 డెడ్‌లైన్ అని తెలుస్తోంది. అయితే.. ఇక్కడ రిటెన్షన్ గడువుకు ముందు ఇంట ర్నల్‌గా ఆయా ఫ్రాంఛైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్లను దక్కించుకునేందుకు ఇతర ఫ్రాంఛైజీలతో రహస్యంగా చర్చలు జరుపుతున్నాయి. దీనినే ట్రేడ్ డీల్ అనొచ్చు. ఈ ట్రేడ్ డీల్‌లో భాగంగా.. చెన్నై సూపర్ కింగ్స్ తమ స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా సహా సామ్ కరన్‌ను రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చి.. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్‌ను దక్కించుకోవడం దాదాపు ఖాయమైందనే తెలుస్తోంది. అధికారిక ప్రకటనే రావాల్సి ఉంది. అయితే ఈ క్రమంలోనే రవీంద్ర జడేజాకు సంబంధించిన ఒక పాత వివాదం ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. అదే జడేజాపై ఐపీఎల్ నిషేధం విధించడం. అవును.. జడ్డూ 2010 ఐపీఎల్ సీజన్ ఆడలేదు. వివాదాస్పద వైఖరితో ఆ సీజన్.. జడేజాపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఏడాది పాటు నిషేధం విధించింది. దీని గురించి చాలా మందికి తెలిసుండదు. తెలిసినా ఇప్పుడు అది గుర్తుండి ఉండకపోవచ్చు. అసలు అప్పుడేమైందంటే.. రవీంద్ర జడేజా ఐపీఎల్ తొలి రెండు సీజన్లు (2008, 09).. రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. అయితే తర్వాతి సీజన్ కోసం.. తన సొంత ఫ్రాంచైజీ అయిన రాజస్థాన్ రాయల్స్‌కు తెలియకుండానే.. మెరుగైన కాంట్రాక్ట్ కోసం వేరే జట్టుతో (రిపోర్ట్స్ ప్రకారం ముంబై ఇండియన్స్ ) రహస్యంగా ట్రేడ్ డీల్ గురించి చర్చలు జరిపేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. అప్పుడు ఫైనల్ స్క్వాడ్ గడువు ముగిసిన తర్వాత చూస్తే.. జడేజా కాంట్రాక్ట్‌లో లేడు. ఈ వ్యవహారంపై అప్పటి ఐపీఎల్ కమిషనర్ లలిత్ మోదీ స్పందించాడు. ఆ సమయంలో జడేజా భారత్ తరపున కేవలం 19 వన్డేలు, 5 టీ–20లు మాత్రమే ఆడాడు. అప్పుడు జడేజా ఐపీఎల్ నిబంధనల్ని ఉల్లంఘించి.. మరో ఫ్రాంఛైజీతో చర్చలు సాగించాడని అందుకు ప్రతిఫలంగా నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నాడు లలిత్ మోదీ. 'ఐపీఎల్ పాలక మండలి నిర్దేశించిన మార్గదర్శకాలు పవిత్రమైనవి.. వాటిని అందరు ఆటగాళ్లు కచ్చితంగా అనుసరించాలి. ఏ టీంతో అయినా, బీసీసీఐ లేదా ఐపీఎల్ యాజమాన్యంతో.. ఆటగాళ్లు గేమ్స్ ఆడటం, బ్లాక్‌మెయిలింగ్ చేయడం నిబంధనల ఉల్లంఘన కిందికే వస్తుంది. దానిని ఏమాత్రం ఉపేక్షించం.' అని లలిత్ మోదీ చెప్పాడు. దీంతో 2010 సీజన్ నుంచి జడేజా తప్పుకోవాల్సి వచ్చింది. తర్వాత 2011లో కొచ్చి టస్కర్స్ కేరళకు ప్రాతినిథ్యం వహించిన జడేజా.. 2012 నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తూ వచ్చాడు.




## శ్రీలంకపై పాకిస్తాన్ విజయం

శ్రీలంక వర్సెస్ పాకిస్తాన్ మధ్య వన్డే సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నమెంట్‌లో భాగంగా తాజాగా జరిగిన మొదటి వన్డే మ్యాచ్ లో ఆరు పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది పాకిస్తాన్.ఈ మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్




చేసిన పాకిస్తాన్, నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 299 పరుగులు సాధించింది. పాకిస్తాన్ స్టార్ ఆటగాడు సల్మాన్ అఘా అద్భుతమైన సెంచరీతో దుమ్ము లేపాడు. 87 బంతుల్లోనే 105 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు సల్మాన్. ఇక 300 లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంక తేలిపోయింది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయిన శ్రీలంక 293 పరుగులు మాత్రమే చేసింది. దీంతో ఆరు పరుగులు తేడాతో శ్రీలంక పై పాకిస్తాన్ విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా మాజీ కెప్టెన్ బాబర్ ఆజాం అందుకున్న క్యాచ్ వైరల్ గా మారింది. హరీస్ రవూఫ్ బౌలింగ్ లో సదీర సమరవిక్రమ స్లిప్ లో ఇచ్చిన క్యాచ్ ను బాబర్ డైవ్ చేసి మరీ అందుకున్నాడు. దీంతో మ్యాచ్ టర్న్ అయింది. చివరికి పాకిస్తాన్ విజయం సాధించింది. ఈ తరుణంలోనే బాబర్ అందుకున్న క్యాచ్ వైరల్ అవుతోంది.

## వన్డేల్లో కొనసాగాలంటే.. దేశవాళీల్లో ఆడాల్సిందే



టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. టీమ్ఇండియాకు వీరు ఆడాలంటే.. దేశవాళీల్లో పాల్గొనాల్సిందే అని వీరికి బీసీసీఐ సందేశం పంపింది. ఈ నేపథ్యంలో వారు డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్న విజరు హజారే ట్రోఫీలో పాల్గొనే అవకాశం ఉంది. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి బీసీసీఐ స్పష్టమైన సందేశం పంపింది. భారత్ కోసం వారు ఆడాలనుకుంటే.. తప్పకుండా దేశవాళీలో ఆడాల్సిందేనని తేల్చిచెప్పింది. వారిద్దరూ ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. వన్డేల్లో ఆడాలంటే.. మ్యాచ్ ఫిట్‌నెస్ కోసం వారు దేశవాళీల్లో ఆడాలి' అని బీసీసీఐ అధికారి ఒకరు అన్నా రు. రోహిత్ తాను విజరుహజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు తెలిపాడు. అలాగే నవంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో కూడా పాల్గొనేందుకు తాను ఆసక్తిగా ఉన్నా నని ఎంసీఏకు చెప్పాడు. సౌతాఫ్రికా, టీమ్ ఇండియా మధ్య నవంబర్ 30 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అతడు సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో చాలా తక్కువ మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం ఉంది. అయితే విరాట్ కోహ్లీ విజరు హజారే ట్రోఫీలో పాల్గొంటాడా? లేదా? అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. కోహ్లీ చివరిసారిగా 2010లో ఢిల్లీ తరపున ఈ టోర్నీలో పాల్గొన్నాడు. సౌతాఫ్రికాతో టీమ్ఇండియా మూడు వన్డేలు ఆడనుంది. దీనికి సంబంధించిన స్క్వాడ్‌ను ఇంకా ప్రకటించలేదు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ హాఫ్‌సెంచరీ, సెంచరీతో మెరిశాడు. అలాగే వన్డే ఫార్మాట్లో నంబర్1 బ్యాటర్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి బీసీసీఐ తప్పించే సాహసం చేయకపోవచ్చు. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో మొదటి రెండు మ్యాచుల్లో డకౌట్ అయిన విరాట్.. చివరి వన్డేలో మాత్రం హాఫ్ సెంచరీతో ఫామ్‌లోకి వచ్చాడు.

## ఐపీఎల్‌లో కెప్టెన్సీ రికార్డులు..




అత్యధిక మ్యాచ్‌లకు సారథిగా ధోనీఐపీఎల్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించిన ప్లేయర్ లిస్ట్‌లో ఎంఎస్ ధోనీ ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. 2008లో ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లోనే ధోనీ సారథిగా బాధ్యతలు చేపట్టాడు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నాయకుడిగా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత అతడి సారథ్యంలోనే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఏకంగా ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి ప్లేయర్లు సైతం ఐపీఎల్ జట్లకు కెప్టెన్‌లుగా ఉన్నారు. కానీ వారిద్దరూ తమ కెరీర్ తొలి నాళ్లలో కేవలం ప్లేయర్లుగానే జట్టులో కొనసాగారు. దీంతో ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లకు సారథ్యం వహించిన ప్లేయర్ల లిస్ట్‌లో ధోనీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 72 మంది ప్లేయర్లు.. కెప్టెన్‌గా వ్యవహరించారు. ఇందులో కొందరు కేవలం ఒక్క మ్యాచ్‌కే సారథిగా ఉన్నారు. 36 మంది 20కి పైగా మ్యాచ్‌లలో జట్టు నడిపించారు. కేవలం నలుగురు మాత్రమే 100కు పైగా ఐపీఎల్ మ్యాచ్‌లలో టాస్‌కు వెళ్లారు. ఆ నలుగురూ కూడా భారత క్రీడాకారులే కావడం గమనార్హం.

# చక్కని ఆరోగ్యం

## గుండె నుంచి షుగర్ దాకా.. ఈ నూనె చేసే అద్భుతాలు

ఆలివ్ ఆయిల్ ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లతో నిండిన అత్యంత ఆరోగ్యకరమైన వంట నూనెలలో ఒకటి. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొవ్వును పెంచుతుంది. అలాగే యాంటీఆక్సిడెంట్లు వాపును తగ్గించి అధిక కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. మనం వంటలో ఉపయోగించే నూనెలలో ఆలివ్ ఆయిల్ అత్యంత ఆరోగ్యకరమైనది అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కేవలం ఆరోగ్యకరమైన కొవ్వులే కాక, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉండటం వలన ఇది మన మొత్తం ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఆలివ్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా తీసుకునే వారు ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఆలివ్ నూనెలోని మోనోశాచురేటెడ్ కొవ్వులు శరీరంలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీనివల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే ఇది శరీరంలో చెడు కొవ్వును తగ్గించి.. మంచి కొవ్వును పెంచడానికి సహాయపడుతుంది. నూనెలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలో మంటను తగ్గించి, అధిక కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రణలో ఉంచుతాయి. ఆలివ్ ఆయిల్ చర్మానికి అవసరమైన పోషణను అందించి.. ముడతలు లేకుండా యవ్వనంగా ఉంచుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాల పునరుత్పత్తికి సహాయపడి, చర్మాన్ని మరింత మెరిసేలా చేస్తాయి. జ్ఞాపకశక్తి కోల్పోవడం, అల్జీమర్స్ వంటి వ్యాధులతో బాధపడేవారికి ఆలివ్ నూనె మెదడు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది నరాలకు సంబంధించిన క్షీణత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థకు సహాయం చేసి మలబద్ధకాన్ని నివారించడంలో ఆలివ్ ఆయిల్ చాలా బాగా పనిచేస్తుంది. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆలివ్ ఆయిల్ జుట్టు పెరుగుదలకు కూడా చాలా దోహదపడుతుంది. ఇది జుట్టు కుదుళ్లను పోషిస్తుంది. జుట్టు పెరుగుదలకు సరైన వాతావరణాన్ని స□ష్టిస్తుంది. దీనిని వాడటం వలన జుట్టుకు మెరుపు వచ్చి పొడవుగా, మందంగా, నిండుగా పెరిగేలా చేస్తుంది. ఆలివ్ నూనెను నేరుగా చర్మానికి, జుట్టుకు ఉపయోగించడమే కాకుండా వంటలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా ఈ ప్రయోజనాలన్నింటినీ పొందవచ్చు.




# కిస్మిస్‌ని నీళ్లల్లో నానబెట్టి తింటున్నారా..?



ఎండుద్రాక్ష దీనినే కిస్మిస్ అని కూడా పిలుస్తారు.. ఈ కిస్మిస్‌తో లెక్కకు మించిన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, వీటిని సరైన సమయంలో సరైన విధానంలో తింటేనే అనుకున్న లాభాలు పొందుతారు. ఇందుకోసం కిస్మిస్‌లను రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయం పరగడుపున తీసుకుంటే అద్భుతమైన లాభాలున్నాయి. అవేంటో తెలిస్తే ఈ రోజు నుండి మొదలుపెడతారు. కిస్మిస్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు సంబంధిత సమస్యలు తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం వేళ చాలామందికి ఎనర్జీ తక్కువగా ఉండి నీరసంగా అన్పిస్తుంటుంది. ఈ సమయంలో కిస్మిస్ తినడం అలవాటు చేసుకుంటే చాలా మంచిది. ఇందులో నేచురల్ స్వీట్ ఉంటుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి తినడం వల్ల తొందరగా కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంటుంది.శరీరానికి పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు కిస్మిస్‌తో లభిస్తాయి. కిస్మిస్‌లో పోలీఫెనోల్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నాశనం చేస్తాయి. స్వెల్లింగ్ తగ్గిస్తుంది. సూక్ష్మ క్రిములు వ□ద్ధి చెందకుండా కాపాడుతాయి. గుండె వ్యాధులు, కేన్సర్ వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుంది. కిస్మిస్ తినాల్సిన సరైన సమయం కిస్మిస్ తినే సరైన సమయం ఉదయం వేళ. రక్తహీనత దూరం చేస్తుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. తద్వారా రక్తహీనత ఏర్పడకుండా కాపాడుకోవచ్చు. నానబెట్టిన కిస్మిస్‌లోని ఫ్రక్టోస్, గ్లూకోజ్ మీకు తక్షణ శక్తిని అందిస్తుంది. అలాగే రోజంతా ఉల్లాసంగా ఉండేలా చేస్తాయి. రెగ్యులర్‌గా వీటిని తింటే చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఓలినోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది దంతక్షయం ఏర్పడకుండా నివారిస్తుందని చెబుతారు. తద్వారా దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. నానబెట్టిన కిస్మిస్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బాడీలో సోడియం లెవెల్స్ బ్యాలెన్స్ చేస్తుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. నానబెట్టిన కిస్మిస్‌లో బోరాన్, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకల బలానికి సహాయపడతాయి. తద్వారా ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

## డ్రాగన్ ఫ్రూట్‌తో హెల్త్ మ్యాజిక్..



డ్రాగన్ ఫ్రూట్. ఇటీవల ఈ విదేశీ పండు ఎక్కడ చూసినా విస్త□తంగా చర్చకు వస్తోంది. మన దేశంలో వీటిని విస్తారంగా పండించడం వల్ల ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పండులో పీచు, మాంసక□తులు, ఇనుము, జింక్, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి.శారీరక నిస్సత్తువతో బాధపడేవారు కొన్ని డ్రాగన్ ఫ్రూట్ ముక్కలు తింటే తక్షణ శక్తిని పొందుతారు. అంతేకాదు, రక్తహీనతను అధిగమించడానికి ఐరన్ అధికంగా ఉండే ఈ పండును తీసుకోవడం ప్రయోజనకరం. డ్రాగన్ పండులో ఉండే పిటయా అనే ప్రత్యేక పోషకం శరీర రోగ నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్ ను నాశనం చేసి, క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో సహాయపడతాయి. ఇంకా, డ్రాగన్ ఫ్రూట్ లోని ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ వంటివి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి.

డ్రాగన్ ఫ్రూట్ పీచు, ప్రోటీన్, ఐరన్ వంటి అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇది నిస్సత్తువ, రక్తహీనతను తగ్గించి, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయి. చక్కెర స్థాయిలను నియంత్రించి, గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచి, బరువును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది.

ఇది ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను మెరుగుపరచడానికి కూడా తోడ్పడుతుంది. ఈ పండు గింజల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. మెగ్నీషియం గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అధిక నీరు, పీచు పదార్థం ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, శరీర బరువును అదుపులో ఉంచడంలోనూ డ్రాగన్ ఫ్రూట్ దోహదపడుతుంది. ఈ విధంగా, డ్రాగన్ ఫ్రూట్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక పోషకమైన పండు.


## ఉసిరి తింటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు

ఉసిరికాయ ప్రక□తి ప్రసాదించిన అద్భుతమైన సూపర్ ఫుడ్. విటమిన్ సి కు నిలయం. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, దగ్గు, అలర్జీలను తగ్గిస్తుంది. మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్ అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. శీతాకాలంలో రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను మీరు పొందవచ్చు. ప్రక□తి మనకు అందించిన అత్యంత విలువైన ఔషధాల్లో ఉసిరికాయ ఒకటి. శీతాకాలంలో పుష్కలంగా లభించే ఈ ఇండియన్ గూస్‌బెర్రీలో పోషకాలు అపారం. ఆయుర్వేదంలో దీనికి విశేష ప్రాధాన్యత ఉంది. ఉసిరికాయ విటమిన్ సి కి పవర్‌హౌస్‌గా పరిగణిస్తారు. ఒక చిన్న ఉసిరికాయలో ఉండే విటమిన్ సి ఒక నారింజ పండులో ఉండేదాని కంటే 20 రెట్లు ఎక్కువ. ఇది రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచి, శరీరాన్ని వైరస్లు, బ్యాక్టీరియాల నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా చలి కాలంలో ఇమ్యూనిటీని బలోపేతం చేస్తుంది. శీతాకాలంలో ప్రతిరోజూ రెండు ఉసిరికాయలు తినడం వల్ల జలుబు, దగ్గు, అలర్జీ సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించిన హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. మధుమేహం ఉన్నవారికి ఉసిరికాయ చాలా మేలు చేస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. అంతేకాకుండా, ఉసిరికాయ రక్తపోటును, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిది.



## మెదడు ఆరోగ్యానికి పియర్‌ఫ్రూట్

ఈ రోజుల్లో మలబద్ధకం ఒక సాధారణ సమస్యగా మారింది. ఈ పరిస్థితి అస్తవ్యస్థమైన ఆహారపు అలవాట్ల వల్ల వస్తుంది. కానీ, మీరు ప్రయత్నిస్తే.. మీరు ఈ మలబద్ధకం నుండి బయటపడవచ్చు. దీని కోసం మీరు మీ ఆహారపు అలవాట్లను మెరుగుపరచుకోవాలి. ఇందు కోసం ఒక ఆకుపచ్చ పండు అద్భుతంగా ఉపయోగపడుతుంది. దీనిని తినడం ద్వారా మీరు మలబద్ధకం నుండి బయటపడగలరు. ప్రతి ఉదయం ఈ ఒక్క పండు తింటే చాలు.. మీ జీర్ణవ్యవస్థ యంత్రంలా వేగంగా మారుతుంది. మనం మాట్లాడుతున్న ఆకుపచ్చ పండు మీ జీర్ణ ప్రక్రియను వేగవంతం చేయడంలో కూడా సహాయపడుతుంది.ఈ ఆకుపచ్చ పండు పియర్. ముఖ్యంగా శీతాకాలంలో మీరు ప్రతిరోజూ తినాలి. పియర్ పండ్లలో ఫైబర్, విటమిన్ సి, ఫైటోన్యూట్రియెంట్లు, ప్రోటీన్, కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. పియర్‌లో అర్బుటిన్ ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, కాలేయాన్ని రక్షించే లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ పండు తినడం వల్ల మీ శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయి కూడా నియంత్రించబడుతుంది. పియర్ ఫ్రూట్.. ఈ పండు ఆరోగ్యానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది అనేక రకాల వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో విటమిన్ సి, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాపర్, జింక్, పొటాషియం, కాల్షియం మొదలైన పోషకాలు పియర్ ఫ్రూట్‌లో పుష్కలంగా ఉన్నాయి. ఈ పండు మలబద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.



పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజువారీ ఆహారంలో ఈ పండ్లను చేర్చుకోవచ్చు.

## వేయించిన తెల్లనువ్వులు, బెల్లం కలిపి తింటే..

ఆ రోగాలకి దివ్య ఔషధం..?ఈ రోజుల్లో చాలా మంది అలసట, బలహీనత, రక్తహీనత, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలతో బాధపడుతున్నారు. ఇది స్పష్టంగా వారి ఆహారపు అలవాట్లను నిర్లక్ష్యం చేయడం, లేదంటే, అనారోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం వల్ల వస్తుంది. తినడం, త్రాగడం విషయానికి వస్తే ఏదో ఒకటి తినడం వల్ల మీ శరీరం ఆరోగ్యంగా ఉంటుందని అనుకుంటే పొరపాటే. వాస్తవానికి, మీరు ఆహార నియమాలను పాటించినప్పుడు శరీరం ఆరోగ్యంగా మారుతుంది. మరీ ముఖ్యంగా శీతాకాలంలో ఈ రెండు ఆహారాలను కలిపి తిన్నప్పుడు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నువ్వులు, బెల్లంతో కలిపి తీసుకుంటే శరీరానికి చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిలో పొటాషియం, సోడియం, ఐరన్ తదితర పోషకాలు సమ□ద్ధిగా ఉంటాయి. పిల్లల పోషణలో నువ్వులు, బెల్లం ప్రధాన పాత్ర పోషిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, మీరు బెల్లం, నువ్వులను కలిపి తినాలి. ఈ పదార్థాలు మీ వంటగదిలో సులభంగా లభిస్తాయి. మీరు వాటిని వివిధ వంటకాల్లో కూడా ఉపయోగించవచ్చు. వేయించిన నువ్వులు.. బెల్లం కలిపి తింటే గుండె ఆరోగ్యం మెరుగుపడుతోంది. రక్తహీనత సమస్యతో ఇబ్బంది పడుతోన్న వారు.. ఐరన్ తక్కువగా ఉన్నవారు ఒక చెంచా వేయించిన నువ్వులు,బెల్లం కలిపి తింటే మంచిది. రోజుకు ఒక చెంచా నువ్వులు,బెల్లం కలిపి తింటే బరువు తగ్గుతారు. నువ్వులు,బెల్లం తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ త్వరగా తగ్గిపోతుంది.ఇది సహజంగా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. ప్రతిరోజు ఒకటి తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్, కాల్షియం లభిస్తుంది. చదువుకునే పిల్లలకు వీటిని పెడితే జ్ఞాపకశక్తి పెరుగుతుంది.నువ్వులు కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్లకు మంచి మూలం. అవి గుండె జబ్బులు, ఎముక వ్యాధి ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బెల్లం ఇనుముకు మంచి మూలం. ఇది రక్తహీనతకు సహాయపడుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. చాలా మందికి విటమిన్ బి, ఐరన్ లోపం కారణంతో జుట్టు ఊడిపోతుంది, తెల్లబడుతుంది. జుట్టు సంరక్షణకు కూడా బెల్లంతో నువ్వులు కలిపి తీసుకోవడం మంచిది. ఇందులోని విటమిన్ ఈ చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. నువ్వు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.





# సినిమా



## అది నా లైఫ్‌లో స్పెషల్ చాప్టర్ అవుతుందని నమ్ముతున్నా..



'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. అనతి కాలంలోనే స్టార్ ఈమేజ్‌ను సొంతం చేసుకుంది. ఇక సంక్రాంతికి వస్తున్నాం, లక్కీ భాస్కర్ వంటి సినిమాలతో ఈ క్రేజ్ మరింత పెంచుకున్న మీనాక్షి ప్రజెంట్ వరుస చిత్రాలు అనౌన్స్ చేస్తూ సందడి చేస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు రెండు, మూడు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. అలాగే.. చిరంజీవి విశ్వంభరలో కూడా తాను భాగం అయినట్లు చెప్పుకొచ్చింది మీనాక్షి. 'ఇలాంటి పాత్రలే చేయాలని నేను ఎప్పుడు అనుకోలేదు. నటిగా ఎలాంటి పాత్ర వచ్చినా చేయాలి.. అప్పుడు మాత్రమే మన నటన విలువ తెలుస్తుంది. అయితే.. లక్కీ భాస్కర్ చిత్రంలో తల్లి రోల్ చేశాను. ఆ కథ, పాత్ర నాకు చాలా బాగా నచ్చాయి. అందుకే చేశాను. కానీ ఇకపై పిల్లల తల్లిగా కనిపించే పాత్రలు వస్తే మాత్రం చేయను.. మొహమాటం లేకుండా నో చెబుతా.. కానీ పెద్ద హీరోలతో కలిసి సినిమాలు చేయడానికి మాత్రం నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. అలా చేసే అవకాశం వస్తే దాన్ని కొత్త జానర్‌గా తీసుకుంటాను. సంక్రాంతికి వస్తున్నాం మూవీ షఉటింగ్‌ను బాగా ఎంజారు చేశాం. ఇక మెగాస్టార్ చిరంజీవితో చేస్తున్న విశ్వంభర సినిమా నా కెరీర్‌లో స్పెషల్ ఛాప్టర్‌గా నిలుస్తుందని నమ్ముతున్నాను ' అంటూ చెప్పుకొచ్చింది. ఇక రూమర్స్‌పై స్పందిస్తూ.. నా గురించి ఏదైనా చెప్పాలంటే నేనే స్వయంగా చెబుతా.. నాకూ సోషల్ మీడియా ఉంది.. కాబట్టి ఇతరులు రూమర్స్ సృష్టించాల్సిన అవసరం లేదు అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది మీనాక్షి. ప్రజెంట్ ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా.. విశ్వంభర లో తాను భాగం అయినట్లు కన్ఫర్మ్ అయింది.

## భావోద్వేగాలు జీవిత సత్యాలు



విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలు గుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో, హీరోయిన్లుగా నటించారు. తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ, 'ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మా సినిమాపై ప్రశంసలు కురిపించారు. రియలిస్టిక్ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో సినిమాను అద్భుతంగా చేశారని అభినందించడం మా చిత్ర యూనిట్‌కు కొత్త ఎనర్జీ వచ్చింది. మ్యూజిక్ పై కూడా ఆయన ప్రశంసలు కురిపించారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ లాంచ్ చేసిన మా సినిమాలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'ఖుషి' డైరెక్టర్ శివ నిర్వాణ మా సినిమా టీమ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రేక్షకులకు ఈ సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని భరోసా ఇచ్చారు. హీరో నాగార్జున పల్లా అథ్లెటిక్స్‌లో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తాడు' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఇదే టీంతో మరో ప్రాజెక్టు చేయడానికి సిద్ధమవ్వడం చాలా సంతోషంగా ఉంది' అని హీరో నాగార్జున పల్లా చెప్పారు. నిర్మాత సౌమ్య చాందిని పల్లా మాట్లాడుతూ, 'ఇదొక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైంది. సినిమా బాగా వచ్చింది' అని అన్నారు.



## డిఫరెంట్ స్క్రీన్‌ప్లే..

అల్లరి నరేష్ నటిస్తున్న కొత్త చిత్రం '12ఎ రైల్వే కాలనీ'. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో 'పోలిమేర' సిరీస్ ఫేమ్ డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ,'నేను ఇప్పుడు వరకు చాలా జోనర్స్ చేశాను. కానీ ఇలాంటి థ్రిల్లర్ ఎప్పుడు చేయలేదు. ఫస్ట్ టైం ఇలాంటి జోనర్ ట్రై చేస్తే బాగుంటుందనిపించింది. చాలా మల్టీ లేయర్స్ ఉండే కథ. చాలా రేసి ఎగ్జైటింగ్ సినిమా ఇది. డైరెక్టర్ నాని సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరు విలన్ అవుతారనేది గెస్ చేయలేరు. ఆడియన్స్ అందర్నీ చాలా థ్రిల్ చేస్తుంది.ఈ సినిమా ఈనెల 21న మీ ముందుకు వస్తుంది' అని తెలిపారు. డైరెక్టర్ నాని మాట్లాడుతూ,'సినిమా మీద చాలా కాన్ఫిడెన్స్ ఉన్నాం. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు. షో రన్నర్ అనిల్ మాట్లాడుతూ,'మంచి కథతో, డిఫరెంట్ స్క్రీన్ ప్లేతో వస్తున్న సినిమా ఇది. 'పొలిమేర'లాగానే ఇది కూడా ఒక డిఫరెంట్ సినిమా. ఈ సినిమా ప్రతి ఒక్కరూ మాట్లాడుకునేలా ఉ ంటుంది. సస్పెన్స్ థ్రిల్లర్స్‌ని ఎంజారు చేసే ఆడియన్స్‌కి ఇది మంచి ట్రీట్‌లా ఉ ండ బో తుంది' అని చెప్పారు..

## కెరీర్ స్టార్టింగ్‌లోనే ఈ అవకాశం రావడం



నా అదృష్టం దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ నటిస్తున్న ఈ చిత్రంలో రానా, సముద్రఖని కీలక పాత్రల్లో కనిపించన్నారు. దుల్కర్ సల్మాన్ 'వేఫేర్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్', రానా దగ్గుబాటి 'స్పిరిట్ మీడియా' సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా భాగ్యశ్రీ బోర్సే సినిమా విశేషాల్ని పంచుకున్నారు. 'కాంత నాకు చాలా స్పెషల్ ఫిల్మ్. ఫుల్ పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్. చాలా ఎక్సైటెడ్‌గా ఫీల్ అయ్యాను. దుల్కర్, రానాలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం అనేది మరింత ఆనందాన్ని ఇచ్చింది. న్యూ కామర్‌కి ఇలాంటి క్యారెక్టర్ దొరకడం అదృష్టం. ఒక చాలెంజ్‌గా ఈ క్యారెక్టర్‌ని తీసుకున్నాను. కుమారి క్యారెక్టర్‌కి ఏం కావాలో గ్రౌండ్ వర్క్ చేశాను. 1960 టైమ్స్‌ని రీ క్రియేట్ చేయాలి. అది చాలా టఫ్ జాబ్. ఈ సినిమా కోసం పాత తెలుగు తమిళ్ సినిమాలు చూశాను. శ్రీదేవి గారు సావిత్రి గారి నటన గమనించాను. వాటన్నిటినీ ఇన్స్పిరేషన్‌గా తీసుకుని కుమారిని కొత్తగా రీక్రియేట్ చేయడం జరిగింది. డైరెక్టర్ చాలా సపోర్ట్ చేశారు. కుమారి క్యారెక్టర్ చాలా అద్భుతంగా వచ్చింది. షఉటింగ్ అంతా చాలా పాజిటివ్‌గా జరిగింది. అందరం ఫ్రెండ్స్‌లా ఉండేవాళ్ళం. ఇది నేను 2023లో విన్న కథ అప్పటి నుంచి మాకు జర్నీ ఉంది. చాలా మంచి వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఉంది. ప్యూర్ పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్. ఒక న్యూ కామర్‌కి ఇలాంటి అవకాశం దొరకడం చాలా అరుదు' అంటూ చెప్పుకొచ్చింది.

## నా వల్ల కాదన్నా వినలేదు..

గత కొద్ది రోజుల నుంచి సినిమాల్లో బూతు కంటెంట్ మరీ ఎక్కువైపోతుంది. హీరో, హీరోయిన్ల మధ్య ఇంటిమేట్ సీన్స్ ఉండటం వల్ల ఫ్యామిలీ చిత్రాలు తగ్గిపోయాయి. అలాగే చాలామంది కుటుంబంతో కలిసి చూసేందుకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అలాంటి సీన్స్ చేయడానికి మాకూడా ఇబ్బందిగానే ఉందంటూ ఓ నటి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె మరెవరో కాదు మంగళవారం, తండేల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఎన్నో సినిమాల్లో గ్లామర్ రోల్స్‌లో నటించి ప్రశంసలు, విమర్శలు పొందింది. తాజాగా, ఇంటర్వ్యూలో పాల్గొన్న దివ్య తన తొలి సినిమాపై షాకింగ్ కామెంట్స్ చేసింది."నేను 'కళాపురుష్' అనే మలయాళం సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్‌లో నటించా. దర్శకుడు ఈ సీన్ గురించి వివరించిప్పుడు ఒప్పుకోలేదు. చుట్టూ జనం ఉండగా.. కెమెరాలలో రికార్డ్ అవుతుండగా నా వల్ల కాదని చెప్పేశాను. కోపం, బాధ ఇలా ఏ ఎమోషన్ అయినా చేస్తాను కానీ ఇంటిమేట్ సీన్స్‌లో చేయడం నా వల్ల కాదని చెప్పాను. అయినా వినలేదు.. డైరెక్టర్ చెప్పింది చేయాలని అన్నారు. కానీ ఆ తర్వాత నేను కూడా ఆలోచించా.. ఇలాంటి సీన్స్‌లో చేస్తే ప్రజలు నా గురించి, నా వ్యక్తిత్వం గురించి ఏమనుకుంటారో అనుకున్నా. కానీ టొవినో థామస్ కోసం షఉటింగ్ పూర్తి చేశా. 80 కేజీల బరువు ఉన్న నటుడు నాపై పడుకుని ఉన్నప్పుడు కెమెరా పొజిషన్‌కు తగినట్లుగా ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వాలి. కెమెరా ఉన్నంతసేపు అతడి కింద నలిగిపోవాల్సిందే. ఆ సమయంలో ముద్దును కూడా ఎంజారు చేయలేం. లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా ఆ ఫీలింగ్ ఫేస్‌లో చూపించ కూడదు. సహ నటుడు ఏం చేసినా కట్ చెప్పే వరకు భరిస్తూ ఉండాల్సిందే" అని చెప్పుకొచ్చింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న వారంతా ఆశ్చర్యపోతున్నారు..



## ఇకపై అలాంటి మూవీస్ చేయను



తెలుగులో స్టార్ హీరోల చిత్రాల్లో నటించి ఫుల్ పాపులారిటీ దక్కించుకుని ఇండస్ట్రీలో కొనసాగుతోంది. పలు హిట్స్‌ను తన ఖాతాలో వేసుకున్న అనూ ఇమ్మాన్యుయేల్ రెండేళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటోంది. మళ్లీ 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంతో రీ ఎంట్రీ ఇచ్చింది. కానీ ఇందులో హీరోయిన్‌గా కాకుండా సహనటిగా చేసి తన నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనూ స్టార్ హీరోలతో నటించి ఫీల్ అవుతున్నట్లు తెలిపింది. "నటిగా సంతృప్తి ఉన్నప్పటికీ.. నేను నా సినీ ప్రయాణం పట్ల చాలా అసంతృప్తిగా ఉన్నా. పవన్ కళ్యాణ్, నాని, అల్లు అర్జున్, కార్తీ, శివ కార్తికేయన్ వంటి స్టార్ హీరోలతో నటించా. అయినా నా కెరీర్‌లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదని ఇప్పుడు రిగ్రెట్‌గా ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ చిత్రాల్లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంతృప్తి రాలేదు. మనం ఎక్కువగా కనిపించే స్కోప్ ఉండదు కాబట్టి.. మొత్తంలో మనకి గుర్తింపు రాకుండా చేస్తారు. అందుకే ఇకపై అలాంటి సినిమాలే చేయను. నా పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే చేయాలని నిర్ణయించుకున్నాను. ప్రస్తుతం కొన్ని కథలు వింటున్నా.. ఓ సినిమా ఓకే చేశాను. త్వరలోనే దాని పూర్తి వివరాలు వెల్లడిస్తాను" అని చెప్పుకొచ్చింది. కాగా.. త్వరలో అనూ 'బూమరాంగ్' (%దీశీశీఎవతీaఅస్త్ర%)చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినినిమాకు ఆంద్రీవ్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మైత్రీ ఆర్ట్స్ బ్యానర్స్‌పై లండన్ గణేశ్ నిర్మిస్తున్నారు. షఉటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం విడుదల తేదీని ఖరారు చేసుకోలేదు..


# కళలను ప్రోత్సహించడం ద్వారా యువతకు మరింత అవకాశం



మహబూబ్ నగర్ నవంబర్ 12(వృదయం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కవులకు కళాకారులకు, కళలకు, సంస్కృతికి పుట్టినిల్లు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన సాంస్కృతిక పోటీలు ఉ 2025 కార్యక్రమానికి ఆయన బుధవారం ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా నుంచి అనేక మంది కవులు, కళాకారులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, యువత తమ ప్రతిభను మరింత పదును పెట్టుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు.చదువుతో పాటు విద్యార్థులు కళలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే మీడియా ప్రతినిధులను ఉద్దే శించి, ఇలాంటి సామాజిక కార్యక్రమాలను, ప్రతిభను వెలికితీసే ఇలాంటి వేదికలను, సామాజిక బాధ్యతగా భావించి సేవా భావంతో ప్రచారం చేయాలి అని ఆయన సూచించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అధికారులు, యువజన శాఖ ప్రతినిధులు, కళల విభాగ గురువులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలి..

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్, నవంబర్ 12(వృదయం ప్రతినిధి)రైతులు తప్పనిసరిగా తాము పండించిన వరి ధన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధరకు ప్రభుత్వం హామీ ఇస్తుందని, రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు.నియోజకవర్గంలో రైతుల ధాన్యాన్ని అనధికారంగా తక్కువ ధరకే కొనుగోలు చేయాలని ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎమ్మెల్యే హెచ్చరించారు. రైతులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే మండల,జిల్లా అధికారులు లేదా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 1 కోటి 24 లక్షలు మంజూరు చేసిందని, త్వరలోనే కొత్త షెడ్లు, ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ నవంబర్ 12(వృదయం ప్రతినిధి) నారాయణ పేట జిల్లాలో ఈ నెల 12 నుంచి 19 వరకు నిర్వహించే వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ సంచిత్ గాశీగ్వర్ తో కలిసి వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 19 వరకు వారం రోజుల పాటు వారోత్సవాలు కొనసాగుతాయని ఆమె తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులు వారోత్సవాలలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డీ పీ ఆర్ వో రషీద్, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, ఎఫ్ ఆర్ ఓ సాయి,డీ సీ పీ వో కరిష్మా పాల్గొన్నారు. కాగా వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 న ప్రారంభోత్సవ వేడుక, 13 న వయో వృద్ధులకు ఆటల పోటీల వినోదాల కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరం, 15న వాకతాన్ సీనియర్ సిటిజన్ హక్కుల పై అవగాహన ర్యాలీ, 17న జిల్లా స్థాయి లో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధుల అవగాహన కార్యక్రమం, 19న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహణ తో వారోత్సవాలు ముగుస్తాయని ఎఫ్ ఆర్ ఓ సాయి తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



అలంపూర్ నవంబర్ 12 (వృదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ బుధవారం పరిశీలించారు. మొక్కజొన్న గింజలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2400 చెల్లిం చడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేశాక రైతులకు డబ్బులు వెంటనే చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పర్యటనలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, ఏఈఓ రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగర్ బేస్ ఎల్లమ్మ ఆలయ సమీపంలో వనమహోత్సవం



నారాయణపేట నవంబర్ 12(వృదయం ప్రతినిధి) స్థానిక సింగర్ బేస్ లో వెలసిన ఎల్లమ్మ ఆలయ సమీపంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కలిసి ఆలయం చుట్టూ మొక్కలను నాటారు. ఆలయ సమీపంలోని మురికి తుమ్మ చెట్లను తొలగించి శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అంతేకాక దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించి తోడ్పడాలని వారు కోరారు.ప్రతి సంవత్సరం జరిగే జాతర ఉత్సవాల్లో పాల్గొని అంగరంగ వైభవంగా ఈ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయని ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్



అలంపూర్ నవంబర్ 12 (వృదయం ప్రతినిధి)అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి, సాదాబైనామ దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మానపాడు మండలం కార్యాలయంలోని పలు దస్త్రాలను పరిశీలించారు. మండలంలో 508 సాదాబైనామ, 60 భూభారతి దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంతో వాటిని నిర్దేశిత గడువు లోగా పరిష్కరించాలన్నారు కార్యాలయంలో మిగిలిన కార్యకలాపాలు సజావుగా చేస్తుండ దంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యాలయంలో పాల్గొన్నవారు తహసిల్దార్ జోషి శ్రీనివాస శర్మ, ఉప తహసిల్దార్ కరుణాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వృద్ధులు దివ్యాంగుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ విజయేంది రా బోయ



మహబూబ్ నగర్ నవంబర్ 12(వృదయం ప్రతినిధి) వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో గతంలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం అర్బన్ తహిసిల్దార్ కార్యాలయంలో ప్రతినెలా మొదటి బుధవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన రెండవ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఆమె వృద్ధులు,దివ్యాంగుల సమస్యలను శ్రద్ధగా విని, ఫిర్యాదులను స్వీకరించి, మొదటి ప్రాధాన్యతగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా 20 మంది దివ్యాంగులు, 7 గురు వృద్ధులు తమ సమస్యల వినతీ పత్రాలను సమర్పించారు.అనంతరం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వారం రోజులు నిర్వహించే కార్యక్రమాల పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, నాగభూషణం, రాజసింహుడు, శివన్న పంతులు, అంజయ్యాచారి, పాండురంగం, నాగేంద్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఆక్సిజన్ కాన్సెంట్రేట్లు బహూకరణ..

### మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి



నాగర్ కర్నూల్ నవంబర్ 12(వృదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి అత్యవసర సమయంలో ప్రాణాలు నిలుపుటకు వినియోగించే ఆక్సిజన్ ఉత్పత్తి పరకరాలు హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ ఇండియా 303 క్లబ్ ద్వారా ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు అందజేసిన ఏడు లక్షల విలువగల ఏడు ఆక్సిజన్ కాన్సన్ట్రేట్ లను బహుకరణ చేస్తూ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణికి బుధవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యొక్క ఆక్సిజన్ ఉత్పత్తి పరికరాలు ఊపిరితిత్తుల వ్యాధులు, ఛాతి సంబంధిత వ్యాధులు, మరియు అత్యవసర సమయంలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐ .సి. యూ)వార్డ్ మరియు అక్యూట్ మెడికల్ కేర్, క్యాజువాలిటీ వార్డులలో రోగి సేవలకు వినియోగించుటకు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిత్యం ఆక్సిజన్ వినియోగం అవసరం ఉందని, దాతలు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేయడం ఎంతో పుణ్యకార్యమని ఆమె అన్నారు. ఆసుపత్రికి అవసరమైన కొన్ని పరికరాలు ఇప్పించుటకు ఈ ప్రాంతంలోని దాతలు ముందుకు రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్, ఆస్పత్రి పరిపాలన విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కేర్ చిల్డ్రన్స్ తో కలెక్టర్ సమీక్ష

నారాయణపేట టౌన్ నవంబర్ 12(వృదయం ప్రతినిధి) కోవిడ్ – 19 కారణంగా తల్లిదండ్రులు చనిపోయి అనాథలైన పిల్లలకు సీఎం చైర్ చిల్డ్రన్స్ పథకం కింద ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమీక్షలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి నారాయణపేట జిల్లాలో పీఎం కేర్ లో ఉన్న ఇద్దరు పిల్లలకు సంబంధించి సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లల ఆరోగ్యం, విద్య , రక్షణకు సంబంధించిన అంశాలపై స్వయంగా ఆ పిల్లలనే అడిగి తెలుసుకున్నారు. వారి యోగ క్షేమాల గురించి అడిగారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా? ప్రస్తుతం ఏం చదువుతున్నారు? చదువుపై వారికి ఉన్న ఆసక్తిని గమనించారు.

# పత్తి జిన్నింగ్ ప్రక్రియను కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన గద్వాల జిల్లా కలెక్టర్ అలంపూర్



నవంబర్ 12 (వృదయం ప్రతినిధిఅలంపూర్ నియోజకవర్గంలో బుధవారం అలంపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న వరసిద్ధి వినాయక జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు ఆతర్వాత. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయాలి సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తి ఆరబెట్టుకుని వచ్చేలా సంబంధిత ఏఈఓలు అవగాహన కల్పిస్తే, రైతులు నష్టపోకుండా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అన్నారు సీసీఐ నిబంధనల ప్రకారం 8 నుంచి 12% లోపు తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేస్తున్నందున రైతులు దాని ప్రకారం ఆరబెట్టుకుని తీసుకు రావాలని సూచించారు. ప్రస్తుతం స్లాట్ బుకింగ్ విధానంలో ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తుండగా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని అకాల వర్షాలతో పత్తి దెబ్బతినడంతో తేమఎక్కువగా ఉన్న కొనాలని పలువురు రైతులు కలెక్టర్ను కోరారు. ఇటీవలే ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాహనాల్లో రైతులు అమ్మేందుకు తీసుకొచ్చిన పత్తిని పరిశీలించి అధి కారులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ జిన్నింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, సిసిఐ అధికారి రాహుల్ కలాన, తదితరులు ఉన్నారు.

# బొంకూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ కలెక్టర్




(అలంపూర్ నవంబర్ 12 వృదయం ప్రతినిధి)అలంపూర్ నియోజకవర్గంలో బుధవారం ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఆతర్వాత కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి డిజిటల్ స్క్రీన్ల ద్వారా బోధించే పాఠ్యాంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యు డైస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, పాఠశాల నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు పెట్టాలన్నారు.పాఠశాల తరగతి గదిలోనే అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తుం డడంతో త్వరలోనే కేంద్రానికి పక్కా భవనం నిర్మించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. పాఠశాలలో గ్రంథాలయ, సమాచార క్రమశిక్షణ ఆరోగ్య, ఫుడ్ కమిటీల పనితీరును అడిగి తెలుసు కున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నెలలోగా ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి కలెక్టర్ మొక్కనాటారు ఈ పర్యటనలో విద్యాశాఖ ఏపిఓ శ్రీనివాసులు, పాఠశాల జిహెచ్ఎం మద్దిలేటి, పంచాయతీ సెక్రెటరీ రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా చిన్ననీటి వనరుల గణన చేపట్టాలి..జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ నవంబర్ 12(వృదయం ప్రతినిధి)చిన్న నీటి వనరుల గణన పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి 7వ స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీవో, డీఆర్డీఓ, వ్యవసాయ, నీటి పారుదల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూా.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల గణన ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాలని సూచించారు. రెండు వేల హెక్టార్లలోపు విస్తీర్ణం ఉన్న జలవనరుల గణన మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.ఆఫీసర్‌గా తహసీల్దార్, ఎంపీఎస్‌వో, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్‌వైజర్‌లుగా ఉంటారని, జీపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈవోలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని వివరించారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు మరియు ఇతర జలవనరుల వివరాలను సేకరించడంలో ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్, ఎంపీఎస్‌వో, నీటి పారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, ఇతర శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను గణనలో పాల్గొనే అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సుజాత, పీడీ డిఆర్డిఏ చిన్న ఓబులేష్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ విజయ్‌కుమార్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సోమయ్యకు పలువురు నేతలు నివాళులు-వెల్దండ



నవంబర్ 12 (వృదయం ప్రతినిధి) మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు సోమయ్య మంగళవారం మృతి చెందాడు.. దీంతో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర రావు కల్వకుర్తి పురపాలక మాజీ చైర్మన్ ఎడమ సత్యం, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపి వెంకటయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, పోతేపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పర్వత రెడ్డి, పుల్లయ్య, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మార్కెట్ మాజీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, వెల్దండ మండల టిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, కొండల్ యాదవ్, శ్రీను, అశోక్, ప్రభాకర్, యాదగిరి, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిల్ యాదగిరి, పోలే అశోక్,దశరథం తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు 25000, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమయ్య మృతదేహానికి పూలమాలన్ని వేసి నివాళులర్పించారు. రూ .10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రూ.5 వేలు అందజేయగా, కల్వకుర్తి పురపాలక మాజీ చైర్మన్ ఎడమ సత్యం రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని సోమయ్య తల్లి కి అందజేశారు కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.

వుదయం



# ఘనంగా ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడలు



మధిర టౌన్, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడలు బుధవారం ఘనంగా క్రీడా కన్వీనర్ ఎంఈఓ ప్రభాకర్ రావు,క్రీడా అడ్వైజరీ సెక్రటరీ చిన్ని,క్రీడా కో కన్వీనర్ రాజకుమారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మధిర తాహసిల్దార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మరో ముఖ్య అతిథి టౌన్ సిఐ రమేష్ విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని, క్రీడల మానసిక శారీరిక ఉల్లాసానికి సహకరిస్తాయని మన మధిర పట్టణంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ వాలిబాల్ క్రీడల్లో అండర్ 14 బాయ్స్ మొదటి పాయిజన్ ఖమ్మం ( నార్త్), సెకండ్ ప్రైజ్ ను ఖమ్మం ( సౌత్), థర్డ్ ప్రైజ్ ను ఎన్కూర్ పొందగా, గర్ల్స్ అండర్ 14 వాలీబాల్ క్రీడల్లో ఫస్ట్ ప్రైజ్ ను ఖమ్మం (సౌత్), సెకండ్ ప్రైజ్ ముదిగొండ, థర్డ్ ప్రైస్ ఎర్రుపాలెశీ చెందిన వారు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడి నలుగురు యువకులు అరెస్టు



ఖానాపురం, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): యువత జలసాలకు మద్యానికి అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు స్థానిక ఎస్ఐ రఘుపతి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎస్ఐ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు మండలంలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుపుతూ, బుధవారం బుధరావుపేట శివారులోని జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మహబూబాబాద్ నుండి నర్సంపేట వైపు ఐరన్ సెంట్రింగ్ ప్లేట్లతో వెళ్తున్న ఆటోలో నలుగురు యువకులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకుని విచారించగా మండల కేంద్రంలోని పాకాల రోడ్డు వైపు ఉన్న గొర్రెల షెడ్డులోని రెండుసార్లు ఐదు గొర్రెలను దొంగిలించినట్లు తెలుపుతూ, వాటిని కురవి అంగట్లో నాలుగు గొర్రెలను అమ్మినట్లు తెలుపుతూ, మరొక గొర్రెను నెక్కొండ అంగట్లో అమ్మినట్లు తెలుపుతూ 5 గొర్రెలకు సుమారుగా 39వేల రూపాయలు రాగా అందులో 25 వేలను నగదు రికవరీ చేసినట్లు మిగిలిన డబ్బులు జలసాలకు మద్యానికి ఆటోకు ఖర్చయినట్లు తెలుపుతూ, నర్సంపేట పాకాల రోడ్డులోని సెంట్రింగ్ బాక్సులు దుకాణంలోని 41 సెంట్రింగ్ ఐరన్ ప్లేట్లను దొంగలిచ్చినట్లు తెలిపారని తెలుపుతూ, సెంట్రింగ్ ఐరన్ ప్లేట్లను పాల్వంచలో అమ్ముతే అనుమానం వస్తుందని నెపంతో వరంగల్లో అమ్మడానికి వెళ్తున్నట్లు వారు తెలిపినట్లు ఎస్ఐ తెలిపారు.

# గద్వాల జిల్లాలో క్రీడాకారులకు కొదువ లేదు



జిల్లాలోని 13 మండలాల నుంచి300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. డివైస్ ఓ ఎం కృష్ణయ్య, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ తోట శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి

గద్వాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన క్రికెట్ సెలక్షన్స్ ను గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడలు విద్యార్థులకు ఎంతో దోహదం చేస్తాయని మానసిక శారీరక వికాసం అభివృద్ధికి తోడ్పడు తాయని ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలనీ ప్రతాప్ రెడ్డి అన్నారు బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా సాయి 69వ ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాలురు అండర్ 17 బాల బాలికల క్రికెట్ సెలక్షన్స్ ధరూర్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించారు మాట్లాడుతూ జోగు లాంబ గద్వాల జిల్లాలో క్రీడాకారులకు కొదువ లేదని ప్రతిభవం తులైన క్రీడాకారులు ఉన్నారని నేడు తరం క్రీడాకారులు సైతం జిల్లాకు రాష్ట్ర జాతీయ స్థాయిలో పేరు తేవాలన్నారు నారాయణపేట జిల్లాలోని మక్తల్ లో ఈనెల 15న జరిగే జోనల్ స్థాయి అండర్ 14 బాలురకు జరిగే క్రికెట్ సెలక్షన్స్ కు జిల్లాలో ఎంపికైన విద్యార్థులను పంపుతున్నట్లు క్రికెట్ టోర్నమెంట్ కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బీసన్న, బషీర్, మోహన మురళి, దేవేందర్ నాయుడు, నరేష్ , రాఘవేంద్ర, వెంకట్ రాములు ఈశ్వర్ సుదీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ కార్యాశాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



నర్సంపేట నవంబర్ 12 వుదయం ప్రతినిధి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట మరియు ఎస్.కే.వి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజమండ్రి సంయుక్తంగా ఎడ్యుమెంట్ యు సరయు ఎడ్యుకేషనల్ ప్రో, వెంకట్స్ టైమ్ అనే సంస్థల సౌజన్యంతో ఇంటర్నేషనల్ ఇంటెన్సీస్ థీసిస్ రైటింగ్ వర్క్ షాప్ అనే అంశంపై ఈ నెల 16 నుండి 30 వరకు నిర్వహిస్తున్న 15 రోజుల అంతర్జాతీయ కార్యాశాలను ఆన్లైన్ విధానంలో కొనసాగించే పోస్టర్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ ప్రోగ్రామ్ చీఫ్ పాట్రన్ అయిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ను కన్వీనర్ ఎంఎంకే రహీముద్దీన్ లను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నతమైన విలువలతో కూడి ఉన్నాయని ఇలాంటి కార్యక్రమాలు పరిశోధన విద్యార్థులకు ఉపయోగకరంగాను విద్యావేత్తలు పరిశోధక పత్రాలను సమర్పించడంలో ఉపయోగకరంగా ఉంటాయని, ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని తమ యొక్క నైపుణ్యాలను మెరుగుపరుచుకొని తమ యొక్క పరిశోధనలలో అగ్రగామిగా ఉండాలని ఆకాక్షిస్తున్నాను అని తెలియజేశారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇలాంటి ఉన్నతమైన అంతర్జాతీయ స్థాయిలో వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నందుకు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మరియు ఆంగ్ల విభాగపతి ఎంఎంకె రహీముద్దీన్ ను అభినందించారు.

# రోజుకు లక్ష రూపాయలు సంపాదిస్తున్న ఇసుక వ్యాపారులు?



గద్వాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ర్యాలంపాడు రిజర్వాయర్ కింద ఉన్న ఆలూరు పాత గ్రామంలో నిత్యం రాత్రి సమయంలో దళారులు పెద్ద ఎత్తున ఇసుక దందా నిర్వహిస్తున్నారు. కూలీలను పెట్టి ఇసుకను తవ్వేస్తున్నారు. రిజర్వాయర్ లోని ముంపుకు గురైన భూమిలో తవ్వకాలు జరుపుతూ ఇసుక డంప్ లను ఏర్పాటు చేసుకొని ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. అధిక ధరలకు ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రేలంపాడు గ్రామ ప్రజల ఆవేదన అంతా మా ఇష్టం మమ్మల్ని ఎవరు ప్రశ్నించలేరు. మమ్మల్ని ఎవరు ఆపలేరు మేము చేసే ఇసుక వ్యాపారం ఎవరు అడ్డుపెట్టలేరు అంటూ ఉదయం సాయంత్రం మధ్యాహ్నం అనే తేడా లేకుండా ధరూర్ మండలంలో ర్యాలంపాడు గ్రామానికి సంబంధించిన రిజర్వాయర్ కింద ఉన్న చెరువులను ఇష్టానుసారం ఇసుక కోసం భూమిని తవ్వేస్తున్నారు. భూగర్భజలాలను నాశనం చేస్తున్నారు ప్రభుత్వా అనుమతి లేకుండా ఇసుకను దోచేస్తున్నారు ఇది ఎక్కడో కాదు ధరూర్ మండలంలో ర్యాలంపాడు గ్రామం అంటే జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలో ఒక గ్రామంగా పేర్కొన ఒక గ్రామం ర్యాలంపాడుగ్రామానికి చెందిన కొంతమంది ప్రజలు మాట్లాడుతూ మా ర్యాలంపాడు గ్రామం నుంచి రోజుకి కనీసం 10 నుంచి 15 ట్రాక్టర్ల ఇసుక రవాణా జరుగుతుంది. అడిగితే అంతా మా ఇష్టం అంటున్నారు మరి స్థానిక తహసిల్దార్ రాజకీయ నేతలకు ఎదురు పోలేరు అలాగే పోలీసులు అధికార పార్టీ నేతలకు ఎదురు చెప్పలేరు ఎందుకంటే ఎవరు ఎదురు చెప్పివా వారు బదిలీ అయిపోతారు అందువల్లనే ఎమ్మెల్యే అనుచరులము మేము అని చెప్పుకుంటూ కొంతమంది వ్యక్తులు ఇసుక వ్యాపారం చేస్తున్నారు ఇసుక వ్యాపారం చేసి ఒక వ్యక్తి రోజుకి లక్ష రూపాయలు సంపాదిస్తున్నారు అంటే నమ్ముతారా ఒక్కసారి స్థానిక ఎమ్మెల్యే ర్యాలంపాడు గ్రామాన్ని సందర్శించి వారి వారి సమస్యలను ఇసుక వ్యాపారాన్ని అరికట్టి భూగర్భ జలాలను కాపాడి ప్రజలకు ధైర్యం చెప్తే బాగుంటుంది ఇసుక వ్యాపారం చేసే వారికి సహకరిస్తున్న వారికి చెప్పేది ఒకటే మీరు చేసే దొంగ పని ఏదైతే ఉందో అవన్నీ వీడియోలుఫోటోలతో సహా పోలీసులు..చెరవలసిన చోటికి చేరుతున్నాయి మేము ఏమీ తప్పు. చేయటం లేదు అని మీరు అనుకోవద్దు ర్యాలంపాడు గ్రామ ప్రజలకు ఎటువంటి సంబంధం లేకుండా బయట వ్యక్తులు మాత్రమే ఈ ఇసుక వ్యాపారాన్ని కొనసాగించడంలో వారి ధైర్యాన్ని మెచ్చుకోవచ్చు ఎందుకంటే వారి దగ్గర నుంచి వచ్చింది మీరు సంపాదించే రూపాయి ప్రభుత్వానికి కట్టాల్సిన సమయం వస్తే ఏం చేస్తారు వేచి చూడండి.

# హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయంలో క్రైమ్ రివ్యూ మీటింగ్




హుస్నాబాద్ (వుదయం) నవంబర్ 12 హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయంలో బుధవారం క్రైమ్ రివ్యూ మీటింగ్ ఏసీపీ సదానందం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిపై హుస్నాబాద్ సర్కిల్ సీఐ శ్రీనివాస్, అలాగే హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ ఎస్సైలతో చర్చించారు. కేసులను వేగంగా విచారణ పూర్తి చేసి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఏసీపీ సూచించారు. దొంగతనాలను అరికట్టడం, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా సేవలు అందించాలని సూచించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: ఊర్కొండ ఎస్సై



ఊర్కొండ న్యూస్ 12 వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ పేట గ్రామంలో సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని ఊర్కొండ కృష్ణదేవ అన్నారు. బుధవారం మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఫోన్లలో తమ పిల్లలు వివిధ కేసులలో అరెస్టు అయినట్లు వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని ఓటిపి చెప్పాలని అడిగిన ఓటిపి చెప్పొద్దని సూచించారు. ఇండ్లలోని చిన్న పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది. మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీకి మరమ్మత్తులు గుమ్మడిదళ



నవంబర్ 12(వుదయం ప్రతినిధి) గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం సమీపంలో మిషన్ భగీరథ పైప్లైన్ పగిలిపోయి గత పది రోజులుగా తాగునీరు వృధాగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేయగా… బుధవారం స్పందించిన సంబంధిత అధికారులు పైప్లైన్ మరమ్మతు చర్యలను చేపట్టారు. లీకేజీని అరికట్టి మంచినీరు వృధా కాకుండా తగు చర్యలు తీసుకున్నారు. సమస్యపై తక్షణమే స్పందించిన అధికారులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## శివాలయానికి చక చక పెయింటింగ్ పనులు



జిన్నారం నవంబర్ 12(వుదయంప్రతినిధి)జిన్నారం మున్సిపల్ కేంద్రం సమీపంలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మాణంలో ఉన్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయి. దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం ఆలయ ప్రాకారాలకు, పెయింటింగ్ పనులు నిరాటంకంగా సాగుతున్నాయి. ఆలయ పనులు పూర్తి చేసుకుని ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతుందోనని మున్సిపల్ ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. గ్రామ శివారులోనీ గుట్టపై ఆహ్లాదకరమైన ప్రశాంతమైన వాతావరణంలో ఆలయాన్ని నిర్మించడంతో భవిష్యత్తులో ఆధ్యాత్మిక వైభవానికి కేంద్ర బిందువుగా నిలవనుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గుప్త నిధులు తవ్వుటకు ప్రయత్నిస్తున్న వారిపై కేసు నమోదు

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి):గుప్త నిధులు తవ్వుటకు ప్రయత్నిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామ శివారులోని గుట్టల పై కొంతమంది అనుమానితులు కొన్ని పరికరాలతో గుప్త నిధుల కోసం తవ్వుటకే ప్రయత్నిస్తున్నారని మహదేవపూర్ పోలీసులకు గ్రామస్తుల ద్వారా సమాచారం అందగా వెంటనే పోలీసులు అక్కడికి చేరుకోగా, ఎలికేశ్వరం, సూరారం, గ్రామాలకు చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం అభినందనీయం



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12((వుదయం ప్రతినిధి) : విద్యార్థుల కు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్నారు బుధవారం మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాగుల దేవేందర్ రెడ్డి ఆర్థిక సాయంతో ఉపాధ్యాయుడు మడక మధు సహకారంతో పాఠశాలలలోని విద్యార్థులకు 220 స్టీల్ వాటర్ బాటిల్స్ లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిఇఓ రాజేందర్ మాట్లాడుతూ సేవ చేయాలనే ఆలోచన ఉండి ఆచరణ చేయడం చాలా గొప్పవారే చేస్తారని దానిలో భాగంగానే నాగుల దేవేందర్ రెడ్డి విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతలు సహకరించడం సంతోషకరమైన విషయం అని తెలిపారు విద్యార్థులు కూడా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని తెలిపారు అనంతరం విద్యార్థులకు వాటర్ బాటిల్ లు అందించిన దేవేందర్ రెడ్డి కి పలువురు నాయకులు ఉపాధ్యాయులు శాలువలతో సన్మానించారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు,పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి,ఎంఈఓ ప్రకాష్ బాబు,ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి,మాజీ సర్పంచి లక్ష్మా రెడ్డి, నాయకుడు ప్రతాప్ రెడ్డి రమేష్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రంగాపురంలో ఉచిత వైద్య శిబిరం ఏరియా మేనేజర్ వడ్డే రాజశేఖర్



ఖానాపురం, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం గ్రామంలో అజర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఏరియా మేనేజర్ వడ్డే రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం డాక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులకు పలు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి పలువురిని హనుమకొండ ఆసుపత్రికి రేఫర్ చేసినట్లు తెలుపుతూ పలువురికి ఉచితంగా మందులను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అజర ఆస్పటల్ వైద్య సిబ్బంది శ్రీలత, సంధ్య, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# నులు వేగవంతం చేయాలని ఆలయ ఈవో కు సూచన




పనవంబర్ 12(వుదయం ప్రతినిధి) పదమటి ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా ఆలయ పనులు విశాఖపట్నం చేసి కోనేరులు పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆలయ ఈవో కు సూచన చేశారు. డిసెంబర్ 4 నుండి అంగరంగ వైభవంగా పడమటి ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా జాతర సమయానికి అందుబాటులోకి కోనేరు పనులు పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం కోనేరు పనులను పరిశీలించారు.

# వేముల వెంకన్న కుటుంబానికి పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పెద్దవంగర, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):ఉప్పెరగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేముల వెంకన్న (62) ఇటువలగుండెపోటుతో అమెరికాలో మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. పార్టీ బలోపేతానికి వెంకన్న చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల నాయకులు రంగు మురళి, పొడిశెట్టి సైదులు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి, బోనగిరి లింగమూర్తి, బానోత్ సోమన్న, శోభన్ బాబు, చిలుక సోమయ్య, ఏసయ్య, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# పందిని వేటాడితే జైలుశిక్ష: మధిర ఫారెస్ట్ రేంజ్ ఎస్ఐ వెంకటలక్ష్మి



అడవి మధిర, నవంబర్12 (వుదయం ప్రతినిధి): అడవి పందిని వేటాడి చంపడం చట్టపరంగా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం,వన్య ప్రాణులను అనుమతి లేకుండా వేట చేయడం నిషేధం.అడవి శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం,షెడ్యూల్లో పేర్కొన్న ఏ వన్యప్రాణినైనా అనుమతి లేకుండా వేట చేయడం లేదా చంపడం నేరం. ఈ నేరం నిర్ధారణ అయినపుడు సెక్షన్ 51 కింద కనీసం మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు కనీసం10,000 వేల నుంచి లక్ష రూపాయలు వరకు జరిమానా విధించబడుతుంది.పునరావృత నేరాలకు శిక్షా కాలం ఏడు సంవత్సరాల వరకు పెరుగవచ్చు. వేటలో ఉపయోగించిన వాహనాలు,తుపాకులు, పరికరాలు ప్రభుత్వాధీనంలోకి జప్తు చేయబడతాయి.అడవి శాఖ అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ, ప్రాణాపాయం ఉన్నా లేదా పంటలకు నష్టం జరిగినా ముందుగా చీఫ్ వైల్డ్ వైఫ్ వార్డెన్ అనుమతి తీసుకోవాలి. స్వయంగా చర్యలు తీసుకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ప్రకృతిని,వన్య ప్రాణులను రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు గుర్తుచేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.